ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -204 పేజీలు - 08 వెల - 04/- బుధవారం 21 మే 2025

# చౌక డిపోల్లోనే సరుకులు

## రేషన్ వాహనాలు రద్దు..!



- జూన్ 1 నుంచి అమల్లోకి
- లెదర్ అండ్ ఫుట్వేర్ పాలసీకి ఓకే
- అమరావతిలో అంతర్జాతీయ లా యూనివర్సిటీ
- రాజమండ్రిలో తెలుగు విశ్వ విద్యాలయం
- ఏలూరులో ఓపెన్‌యూనివర్సిటీ
- బయో గ్యాస్, సోలార్ ప్లాంట్లకు గ్రీన్ సిగ్నల్
- స్టార్ హెూటళ్లకు మార్గం సుగమం
- అదానీకి భూములకేటాయింపు
- రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయాలు

## లిక్కర్ స్కామ్‌పై మాట్లాడకండి



మిగతా 2లో

ప్రజా పంపిణీ వ్యవస్థలో జగన్ ప్రభుత్వం అనాలోచితంగా తీసుకొచ్చిన మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ (రేషన్ వాహనాలు) వ్యవస్థను రద్దుచేయాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది. జూన్ 1 నుంచి లబ్ధిదారులకు చౌకధరల దుకాణాల ద్వారానే రేషన్ సరుకులు పంపిణీ చేయాలని నిశ్చయించింది. 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు, దివ్యాంగులకు మాత్రం ఇంటికే డోర్ డెలివరీ చేయాలని నిర్ణయించింది. దీపం ఫేజ్-3లో ఉచిత గ్యాస్ సిలెండర్ల రాయితీ సొమ్మును ముందుగానే లబ్ధిదారుల ఖాతాల్లో వేయాలని తీర్మానించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం వెలగపూడి సచివాలయంలో సమావేశమైన మంత్రిమండలి పలు కీలక నిర్ణయాలు తీసుకుంది.

# రోహింగ్యాల తో అంతర్గత భద్రతకు ముప్పు

- రోహింగ్యాల వలసలతో నిరుద్యోగం, అంతర్గత భద్రతకు ముప్పు: పవన్
- వారికి ఆధార్, ఓటరు, రేషన్ కార్డుల జారీపై తీవ్ర ఆందోళన
- కొందరు అధికారుల సాయంతోనే రోహింగ్యాలు స్థిరపడుతున్నారని పవన్ అనుమానం
- గతంలో బెంగాల్ నుంచి ఏపీకి భారీగా వలస వచ్చిన వైనం
- ఈ అంశంపై పోలీసులకు లేఖ రాశానని వెల్లడించిన ఉప ముఖ్యమంత్రి



హైదరాబాద్,**మే 20, ఆంధ్ర ప్రగతి :-**
రోహింగ్యాల అక్రమ వలసలు రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను తీవ్రతరం చేయడమే కాకుండా, దేశ అంతర్గత భద్రతకు కూడా పెను ప్రమాదంగా పరిణమిస్తున్నాయని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కొందరు ప్రభుత్వ యంత్రాంగంలోని వ్యక్తుల సహకారంతోనే రోహింగ్యాలు ఇక్కడ స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుంటున్నారని, వారికి సులభంగా ఆధార్, ఓటరు, రేషన్ కార్డులు కూడా అందుతున్నాయని సంచలన ఆరోపణలు చేశారు. గన్నవరం ఎయిర్ పోర్టులో పవన్ కల్యాణ్ ఇవాళ జాతీయ మీడియాతో మాట్లాడారు. గతంలో, ముఖ్యంగా 2017-18 సంవత్సరాల మధ్యకాలంలో, పశ్చిమ బెంగాల్‌లోని కోల్‌కతా నుంచి పెద్ద సంఖ్యలో రోహింగ్యాలు బంగారం పని నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాలకు వలస వచ్చారని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. మయన్మార్‌కు చెందిన ఈ రోహింగ్యాల వలసల వల్ల స్థానిక యువత తీవ్రంగా నష్టపోతోందని,

మిగతా 2లో

## విద్యా వ్యవస్థకు మీరే బ్రాండ్ అంబాసిడర్లు

- కఠిన సవాళ్లు ఎంచుకుంటేనే ఉన్నత శిఖరాలు
- ఇక ప్రభుత్వ ఫలితాలపై పత్రికా ప్రకటనలు
- టెన్త్ టాపర్ల సన్మాన కార్యక్రమంలో మంత్రి లోకేశ్
- మంత్రి లోకేశ్‌తో సన్మానం ఊహించలేదు
- షైనింగ్ స్టార్స్-2025లో విద్యార్థుల స్పందన



2లో

# అన్యాయం చేసిన వారికి శిక్షలు తప్పవు

## స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో జగన్ భేటీ
## -రాసి పెట్టుకోండి...అంటూ జగన్ సీరియస్ వార్నింగ్



అమరావతి,**మే 20, ఆంధ్ర ప్రగతి :-**
అన్యాయాలు చేసిన వారికి సినిమాలు చూపిస్తాం అంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి.. కొడతానంటే.. కొట్టమనండి.. కానీ, మీరు ఏ పుస్తకంలోనైనా పేర్లు రాసుకోండని అంటూ జగన్ హెచ్చరించారు. మీకు శిక్ష తప్పదనన్నారు. వైఎస్సార్‌సీపీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులతో సమావేశమైన జగన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కూటమి సర్కార్, అధికారులు, పోలీసులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోంది.. కానీ, కలియుగంలో రాజకీయాలు చేయాలంటే భయం ఉండకూడదు.. కేసులకు, జైళ్లకూ భయపడకూడదు.. అలా అయితేనే రాజకీయాలు చేయగలం.. చంద్రబాబు చేస్తున్న రాజకీయాలు అలా ఉన్నాయి అని ఫైర్ అయ్యారు.మిగతాది 2లో...

## రిమాండ్ పొడిగింపు

- ఏపీ లిక్కర్ స్కామ్... నిందితులందరికీ షాక్ ఇచ్చిన ఏసీబీ కోర్టు
- ఏపీ లిక్కర్ స్కాంలో ఏడుగురు నిందితుల రిమాండ్ పొడిగింపు
- జూన్ 3 వరకు నిందితులకు రిమాండ్ విధించిన ఏసీబీ కోర్టు
- దర్యాప్తు పురోగతిపై నివేదిక ఇవ్వాలని సిట్‌కు కోర్టు ఆదేశం



అమరావతి,,**మే 20, ఆంధ్ర ప్రగతి :-**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన ఏడుగురు నిందితుల రిమాండ్‌ను విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానం పొడిగించింది. నిందితుల ప్రస్తుత రిమాండ్ గడువు ఈరోజు ముగియడంతో, సిట్ అధికారులు వారిని కోర్టు ముందు హాజరుపరిచారు. ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం, న్యాయమూర్తి నిందితుల రిమాండ్‌ను జూన్ 3వ తేదీ వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కేసులో నిందితులుగా ఉన్న కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, సజ్జల శ్రీధర్ రెడ్డి, చాణక్య, పైలా దిలీప్, బాలాజీ గోవిందప్ప, కృష్ణ మోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డిలను ఈ ఉదయం సిట్ అధికారులు ఏసీబీ కోర్టులో ప్రవేశపెట్టారు. విచారణ సందర్భంగా, కేసు దర్యాప్తు పురోగతిని తమకు తెలియజేయడం లేదని నిందితుల తరఫు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారుమిగతాది 2లో...

# కెసిఆర్ కు నోటీసులు



## కాళేశ్వరం కమిషన్ దూకుడు

- విచారణలో మరింత వేగం
- కెసిఆర్ తదితరులకు నోటీసులు
- జూన్ 5న విచారణకు రావాలిన ఆదేశం
- 6న హరీష్ రావు, 9న ఈటెలకు నోటీస్లు

హైదరాబాద్,,**మే 20, ఆంధ్ర ప్రగతి :-**(కాళేశ్వరం కమిషన్ దూకుడు పెంచింది. ఇంతకాలం అధికారులను విచారించిన కమిషన్ ...ఇప్పుడు ఇందులో కీలకంగా ఉన్ననేతలను విచారణకు పిలుస్తోంది. ఈ క్రమంలోభారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. ఆయనతో పాటు- మాజీ మంత్రి హరీశ్‌రావు, భాజపా ఎంపీ ఈటల రాజేందర్‌కూ జారీ చేసింది. 15 రోజుల్లో కమిషన్ ఎదుట హాజరుకావాలని పేర్కొంది.మిగతాది 2లో...

# జూన్ 2 నుంచి భూసర్వే

## అన్యాక్రాంత భూముల స్వాధీనం ఆపై పేదలకు కేటాయింపు..
## రాష్ట్ర రెవెన్యూ, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

హైదరాబాద్,,**మే 20, ఆంధ్ర ప్రగతి :-**
వచ్చే నెల 2 నుండి రాష్ట్రవ్యాప్తంగా భూసర్వే పకడ్బందీగా నిర్వహిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. మంగళవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని సైదాపూర్ మండలం, ఘనపూర్ గ్రామం, ఎలిగేడ్ మం డలం, ముప్పిరితోట గ్రామాల్లో భూ భారతి చట్టం -2025పై నిర్వహించిన అవగాహన సదస్సుల్లో ఆయన మంత్రులు డి.శ్రీధర్ బాబు , పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..- ప్రతి రెవె న్యూ గ్రామంలో జూన్ 2 నుంచి రెవెన్యూ నియామకం, తహసిల్దార్ నుంచి సిసిఎల్ఎ వరకు మిగతా 2లో



## పాతబస్తీ అగ్నిప్రమాదంపై ఉన్నతస్థాయి దర్యాప్తు...

ఆరుగురు అధికారులతో కమిటీ

పాతబస్తీ అగ్నిప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వ దర్యాప్తు

ప్రమాద కారణాలు, సహాయ చర్యలపై నివేదిక



2లో

# చౌక డిపోల్లోనే సరుకులు



అమరావతి,,**మే 20, ఆంధ్ర ప్రగతి :-**
రైతుల్ని ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలు ఉంటాయని తెలిపారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఏపీ కేబినెట్‌లో రైతాంగ సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిగింది. రేషన్ స్థానంలో నగదు బదిలీపై చర్చ చేశారు. కేబినెట్ సమావేశంలో 45 నిమిషాలు వ్యవసాయరంగం, అన్నదాతల కష్టాలు, మార్కెటింగ్‌పై చర్చ జరిగింది. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది వివిధ పంటల దిగుబడులు పెరిగాయని అధికారులు సీఎంకు వివరించారు. అంతర్జాతీయ పరిణామాలు, దేశవిదేశాల్లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల కారణంగా వివిధ పంటల ధరలపై ప్రభావం పడినట్లు అధికారులు సీఎం చంద్రబాబుకు తెలిపారు. మిర్చి, పొగాకు, ఆక్వా, కోకో, చెరుకు, మామిడి వంటి పంట ఉత్పత్తుల ధరలు తగ్గడానికి గల కారణాలు వివరించారు. రైతుల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. వ్యవసాయ దిగుబడులు, గిట్టుబాటు ధరలు, నిత్యావసరాల ధరలపై ఆరుగురు మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీ- ఏర్పాటు- చేసింది. రైతులకు గిట్టుబాటు ధర దక్కేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేబినెట్ సబ్ కమిటీ నిరంతర పర్యవేక్షించనుంది. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలు ఉంటాయని సీఎం చెప్పారు. ప్రధానంగా జగన్ హయాంలో జరిగిన లిక్కర్ స్కాం అంశంపై కేబినెట్‌లో ప్రస్తావనకు వచ్చింది. మద్యం కుంభకోణం దర్యాప్తులో ఎవరు మాట్లాడవద్దని.. అనవసరంగా మాట్లాడితే మరో రకంగా వెళ్తుందని మంత్రులకు సీఎం తెలిపారు. సిట్ నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తోందని... వాళ్ళ పని వాళ్ళని చూసుకోని వ్వాలన్నారు. మద్యం కుంభకోణంపై మాట్లాడితే ఇంకో రకంగా ఉంటుందని... అందుకని దర్యాప్తు సంస్థలకు ఫ్రీ హ్యాండ్ ఇవ్వాలని సూచించారు. మద్యం కుంభకోణంపై పత్రికల్లో వచ్చిన వార్తలు చూసి ఎవరు మాట్లాడవద్దని సీఎం స్పష్టం చేశారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తి అవుతున్న సందర్భంగా సాధించిన విజయాలు, ప్రజలు మనోభావాలపై వచ్చే కేబినెట్ సమావేశంలో చర్చిద్దామని సీఎం అన్నారు. పంటలకు ఈ సారి ధరలు తగ్గాయని.. మానిటర్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైజాగ్ డిప్యూటీ- మేయర్ ఎన్నిక వాయిదా పడటంపై మంత్రి స్వామిని సీఎం ప్రశ్నించారు. అలా జరగకుండా చూడాలని సీఎం కోరారు. రేషన్ సరఫరాకు ఎండీయూ వాహనాలను కేబినెట్ రద్దు చేసింది. వీటిపై తీసుకున్న రుణాలను ప్రభుత్వం చెల్లించి వాహనాల యజమానులకు ఇచ్చేయాలని నిర్ణయించింది. బియ్యం ఇచ్చే రోజు మినహా మిగతా రోజుల్లో వాళ్ళే వాడుకుంటున్నారని... ఇకపై రేషన్ బియ్యం రేషన్ దుకాణాల్లోనే ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. వికలాంగులు, సీనియర్ సిటిజన్స్‌కు ఇంటికి వెళ్ళి బియ్యం ఇవ్వాలని సీఎం ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో ఈ వాహనాల ద్వారా బియ్యం స్మగ్లింగ్ జరుగుతుందని పలువురు మంత్రులు.. సీఎం దృష్టికి తీసుకెళ్లారు. రేషన్ స్థానంలో నగదు ఇస్తే ఎలా ఉంటుందనే అంశంపై కూడా కేబినెట్‌లో చర్చకు వచ్చింది. పొగాకు రైతుల సమస్యపై బ్లాక్ బర్లీ పొగాకుపై క్యాబినెట్‌లో చర్చ జరిగింది. ధరల నిర్ణయక కమిటీలో కొత్తగా మంత్రులు గొట్టిపాటి రవి, నిమ్మల రామానాయుడును సీఎం చేర్చారు. ప్రధానితో లోకేష్ భేటీ బాగా జరిగిందని ఈ సందర్భంగా బీసీ జనార్ధన్ రెడ్డి అన్నారు. శ్రీశైలంకు రద్దీ బాగా పెరిగిందని... ఆదాయంలో రెండవ స్థానంలో ఉందన్నారు. శ్రీశైలం ప్రాంతాన్ని బాగా అభివృద్ధి చేయాలని సీఎం తెలిపారు. అటవీ శాఖ అధికారులతో కూర్చొని సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. -టెంపుల్ టూరిజాన్ని కూడా డెవలప్ చేయాలని కేబినెట్ సమావేశంలో సీఎం వెల్లడించారు. రెవెన్యూ సమస్యలపై కూడా కేబినెట్‌లో ప్రస్తావించారు సీఎం. రెవెన్యూ సమస్యలు చాలా పరిష్కారం కావడం లేదన్నారు. ఎన్ని సమస్యలు పరిష్కారం అయ్యాయి అనేది మూడు నెలలకు ఒకసారి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. తల్లికి వందనం జూన్ నెలలో ఇవ్వాలని నిర్ణయించారు. స్కూల్ పున:ప్రారంభం అయ్యే రోజుకు ఇచ్చేయాలని స్పష్టం చేశారు. అలాగే గ్యాస్ సిలిండర్‌లకు సంబంధించి మంత్రులను సీఎం ఆసిక్తర ప్రశ్న వేశారు. గ్యాస్ సిలిండర్ ఫ్రీగా ఇస్తున్నాం కదా... వాళ్లింటికి వెళ్ళి మహిళను అడిగి కాఫీ పెట్టి ఇవ్వమని ఎంత మంది మంత్రులు అడిగారని సీఎం ప్రశ్నించగా... మంత్రులు ఎవరు వెళ్లలేదని చెప్పారు. దీంతో జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు తానే వెళ్తున్నానని... మంత్రులు కూడా తప్పనిసరిగా వెళ్లాలని ఆదేశించారు. ప్రతీ జిల్లాకు ఒక యూనివర్సిటీ ఉండాలని చెప్పారు. ఏలూరులో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ-, రాజమండ్రిలో తెలుగు యూనివర్సిటీ- ఏర్పాటు- చేయాలని చెప్పారు. అన్నదాత సుఖీభవను కేంద్ర ప్రభుత్వంతో కలిపి వేద్దామన్నారు. కేంద్రం ఎప్పుడు వేస్తే అప్పుడు వేయాలని ఆదేశించారు. ఆర్థిక శాఖ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తగిన ఆదేశాలు ఇచ్చారు.

## రోహింగ్యాల తో అంతర్గత భద్రతకు ముప్పు

(మొదటి పేజి తరువాయి)
వారికి దక్కాల్సిన ఉద్యోగావకాశాలు చేజారిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. "తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో స్థానికులకే ఉద్యోగాలు దక్కాలన్నది ఎప్పటినుంచో ఉన్న ప్రధాన డిమాండ్. తెలంగాణ ఉద్యమంలోనూ ఇది కీలక నినాదం. కానీ, దేశ సరిహద్దులు దాటి వచ్చిన రోహింగ్యాలు ఇక్కడే తిష్టవేసి, మన యువత ఉపాధిని దెబ్బతీస్తున్నారు" అని పవన్ పేర్కొన్నారు. వారికి మన దేశంలో స్థిరపడేందుకు అవసరమైన గుర్తింపు కార్డులు ఎలా లభిస్తున్నాయన్న దానిపై ఆయన తీవ్ర సందేహాలు వ్యక్తం చేశారు. "మన వ్యవస్థలోని కొందరు వ్యక్తులు వారికి సహకరించడం వల్లే ఇది సాధ్యమవుతోంది. దీనిపై లోతైన విచారణ జరగాలి. రోహింగ్యాలు మన పౌరులుగా మారి, మన అవకాశాలను ఎలా కొల్లగొడుతున్నారనే దానిపై ప్రజల్లో చైతన్యం రావాలి," అని ఆయన అన్నారు. ఈ వలసల వల్ల కేవలం నిరుద్యోగమే కాకుండా, అంతర్గత భద్రతకు కూడా ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు.రోహింగ్యాలు స్థానికులుగా మారడానికి సహకరిస్తున్న యంత్రాంగంపై కఠిన నిఘా ఉంచాలని, అంతర్గత భద్రత విషయంలో మరిన్ని పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ, ఒక రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా తాను పోలీసు ఉన్నతాధికారులకు లేఖ కూడా రాసినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సమస్య తీవ్రతను గుర్తించి, తక్షణమే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు.

## అన్యాయం చేసిన వారికి శిక్షలు తప్పవు

(మొదటి పేజి తరువాయి)
ఇక, చంద్రబాబు ప్రజాస్వామ్యాన్ని పట్టపగలే ఖూనీచేస్తున్నాడని దుయ్యబట్టారు వైఎస్ జగన్.. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. తిరువూరులో సంఖ్యాబలం లేని చోటకూడా టీ-డీపీ పోటీ-కి ప్రయత్నంచేస్తోంది.. మెజార్టీ వైసీపీ ఉందంటే ఎన్నికను ఆపుతున్నారు.. పోలీసులు.. వైసీపీ వాళ్లని అరెస్టు చేస్తున్నారు. టీ-డీపీ వాళ్లని రోడ్డుపై విడిచిపెడుతున్నారు.. కానీ, రేపు కచ్చితంగా వైసీపీకి కార్యకర్తే నంబర్ వన్ అని పేర్కొన్నారు.. అన్యాయం చేయాలనుకుంటే చేయమనండి.. కొడతానంటే.. కొట్టమనండి.. కానీ, మీరు ఏ పుస్తకంలోనైనా పేర్లు రాసుకోండి... మనకూ -టైం వస్తుంది.. అన్యాయాలు చేసిన వారికి సినిమాలు చూపిస్తాం.. రి-టైర్డ్ అయిన వారిని కూడా లాక్కుని వస్తాం.. దేశం విడిచిపెట్టి వెళ్లినా సరే రప్పిస్తాం.. అన్యాయాలు చేసిన ఒక్కొక్కరికి సినిమాలు చూపిస్తాం అని హెచ్చరించారు.
చంద్రబాబు నాటిని విత్తనాలు.. కచ్చితంగా ఈ పరిస్థితులకు దారితీస్తాయి.. మహిళలు అని చూడకుండా నెలలతరబడి జైళ్లలో పెడుతున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు వైఎస్ జగన్.. ఒక కేసులో బెయిల్ వస్తుంది, అది రాగానే మరో కేసు పెడుతున్నారు.. ఇలా కేసులు మీదు కేసులు పెడుతున్నారు.. వల్లభనేని వంశీ విషయంలో ఇలాగే చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.. దళితుడైన నందిగం సురేష్ విషయంలోనే ఇలాగే దారుణాలు చేస్తున్నారు.. సుమారు నెలన్నరకుపైగా జైల్లో ఉండి బయటకు వచ్చిన తర్వాత ఇప్పుడు మళ్లీ కేసుపెట్టి జైల్లో వేశారు అంటూ మండిపడ్డారు.

## విద్యా వ్యవస్థకు మీరే బ్రాండ్ అంబాసిడర్లు

అమరావతి,,**మే 20, ఆంధ్ర ప్రగతి :-**ప్రభుత్వ సంస్కరణలతో రాష్ట్ర విద్యా వ్యవస్థలో మ్యాజిక్ జరుగుతోందని మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. దీనిపై దేశవ్యాప్తంగా చర్చ కూడా జరుగుతోందన్నారు. 'షైనింగ్ స్టార్స్' పేరుతో.. పదో తరగతిలో టాపర్లుగా నిలిచిన 47 మంది విద్యార్థులను మంగళవారం ఉండవల్లిలోని నివాసంలో ఆయన సన్మానించారు. ప్రముఖులు రచించిన తొమ్మిది రకాల పుస్తకాలను వారికి కానుకగా అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 'మిమ్మల్ని చూస్తుంటే గర్వంగా ఉంది. ఆర్థిక ఇబ్బందులున్నా తల్లిదండ్రులను తలెత్తుకునేలా చేశారు. ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్య సాధన కోసం పట్టుదలతో ముందుకు సాగాలి. అనేక సవాళ్లు ఉన్నా విద్యాశాఖలో సంస్కరణలు చేపడుతున్నాం. నేడు మీరు సాధించిన విజయంతో ప్రభుత్వ విద్యా వ్యవస్థపై నమ్మకం పెరుగుతుంది. ఏపీ విద్యా వ్యవస్థకు మీరే బ్రాండ్ అంబాసిడర్లు. వచ్చే ఏడాది నుంచి ప్రైవేటు పాఠశాలల తరహాలో ప్రభుత్వ ఫలితాలపై పేపర్లలో ప్రకటనలు జారీచేస్తాం. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలంటే కఠినమైన లక్ష్యాలనే ఎంచుకోవాలి. జీవితంలో అనేక పరీక్షలుంటాయి. పరీక్షలను సవాలుగా తీసుకునేవారే విజేతలుగా నిలుస్తారు. జూన్ నెలాఖరుకు విద్యా సంస్కరణలు పూర్తిచేస్తాం" అని మంత్రి అన్నారు. విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ మాట్లాడుతూ... విద్య ద్వారా మాత్రమే సమాజంలో కఠినమైన సమస్యలు రిష్కారమవుతాయన్నారు.విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి లోకేశ్ సరదాగా సమాధానాలు చెప్పారు. మీరు చదువుకునేటప్పుడు పాఠశాలలో పరీక్షలు కష్టంగా ఉన్నాయా? అసెంబ్లీలో ప్రశ్నలు కష్టంగా ఉన్నాయా? అని సంతోష్ అనే విద్యార్థి ప్రశ్నించగా... 'రెండూ కష్టమైనవే. ఇటీవలి అసెంబ్లీ సమావేశాల్లో మూడు ప్రశ్నలు వచ్చాయి. వాటికి సమాధానం చెప్పేందుకు ఎంతో ప్రిపేర్ కావాల్సి వచ్చింది. పాఠశాల రోజుల్లో నేను లాస్ట్ బెంచ్ విద్యార్థిని. అల్లరి బ్యాచ్ కూడా' అని సమాధానమిచ్చారు. అదృష్టాన్ని నమ్ముతారా? కష్టాన్ని నమ్ముతారా? అని ఓ విద్యార్థి ప్రశ్నించగా ఉన్నత స్థానాలకు చేరాలంటే కష్టానికి మించిన ప్రత్యామ్నాయం లేదని, ఈ విషయంలో మోదీ, చంద్రబాబు నుంచి ప్రేరణ పొందానని అన్నారు.

## జూన్ 2 నుంచి భూసర్వే

(మొదటి పేజి తరువాయి)
ఐదంచెల వ్యవస్థ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. పెద్దల చట్టం ధరణి, పేదల చట్టం భూ భారతి అని అన్నారు. ప్రతి రైతుకు భూ భద్రత కల్పించడమే లక్ష్యంగా భూ భారతి చట్టం అమలు చేస్తామని అన్నారు.భూసర్వేకు 6 వేల మంది ప్రైవేట్ సర్వేయర్లను నియమించి మూడు నెలల పాటు అవసరమైన శిక్షణ అందిస్తామని అన్నారు. మండలానికి ఆరు నుండి 8 మంది సర్వేయర్లు పనిచేయమన్నారని తెలిపారు. ఈనెల 27 నుండి సర్వేయర్లకు శిక్షణ ఉంటుందని తెలిపారు. రాష్ట్రంలో 256 మంది సర్వేయర్లు ఉండగా వీరి సంఖ్యను మొదటి విడతలో 1000కి పెంచుతున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక భూ భారతి చట్టం దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుందని అన్నారు. 2020లో ధరణి చట్టం తెచ్చినప్పుడు రాష్ట్రవ్యాప్తంగా 9 లక్షల 20 వేల పైచిలుకు భూ సమస్యలు ఉండేవని తెలిపారు. చట్టంలో ఎలాంటి నిబంధనలూ లేకపోవడం వల్ల ఎక్కడి సమస్యలు అక్కడే ఉండేవని తెలిపారు. ధరణిలో చిన్నచిన్న పొ ర పాట్లను కూడా సవరించే అవకాశం లేకపోయిందని అన్నారు. ఎంతోమంది రైతులు న్యా య స్థానాల చుట్టూ తిరిగి అలిసిపోయారని అన్నారు. భూభారతి చట్టం ద్వారా తహసీల్దార్ స్థాయి నుండి సిసిఎల్ఐ వరకు పరిష్కారం లభించేలా నిబంధనలు పొందుపరిచామని వివరించారు.'10,956 గ్రామాల్లో రెవెన్యూ అధికారులు
జూన్ 2 నుండి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి చొప్పున 10,956 గ్రామాల్లో రెవిన్యూ అధికారులు విధులు నిర్వహించనున్నారని తెలిపారు. భూభారతి చట్టం ద్వారా ప్ర భుత్వ, ప్రైవేటు సరిహద్దు పంచాయతీలు కొలిక్కి వస్తాయని అన్నారు. 18 రాష్ట్రాల్లో ఆరు నెలల పాటు పర్యటించి మంచి అంశాలను క్రోడీకరించి భూభారతి చట్టం రూపొందించామని, నియమ నిబంధనలు పొందుపరిచామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్లు, ఎంఎల్ఎలు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రిమాండ్ పొడిగింపు

.(మొదటి పేజి తరువాయి)
దీనిపై స్పందించిన న్యాయస్థానం, ఇప్పటివరకు జరిగిన దర్యాప్తు పురోగతిని సమగ్రంగా వివరిస్తూ లిఖితపూర్వక నివేదిక సమర్పించాలని దర్యాప్తు అధికారికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో, తమ కుటుంబ సభ్యులతో మాట్లాడేందుకు అనుమతి ఇవ్వాలని నిందితులు కోర్టును అభ్యర్థించారు. వారి విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న న్యాయమూర్తి, మానవతా దృక్పథంతో అరగంట పాటు వారి కుటుంబ సభ్యులతో మాట్లాడేందుకు వెసులుబాటు కల్పించారు.

# కెసిఆర్ కు నోటీసులు

(మొదటి పేజి తరువాయి)
కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హరీశ్‌రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో వారిద్దరికీ కమిషన్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ జూన్ 5న, హరీశ్‌రావు జూన్ 6న, ఈటల రాజేందర్ జూన్ 9న విచారణకు హాజరుకావాలని పేర్కొంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో దీంతోపాటు- అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచారణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 2024 మార్చిలో ఏర్పా-టైన ఈ కమిషన్.. నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలిటీ-కంట్రోల్, పే అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణసంస్థల ప్రతినిధులు.. ఇలా అందరినీ విచారించింది. ఎప్పటికప్పుడు అవసరానికి తగ్గట్లుగా ప్రభుత్వం 7 సార్లు కమిషన్ గడువును పొడిగించింది. గత నెలాఖరులో ఒక నెల మాత్రమే గడువు పొడిగించింది. దీనిప్రకారం ఈ నెలాఖరుకు కమిషన్ గడువు పూర్తికావాలి. ఈ నెల 21న లేదా 22న జస్టిస్ పీసీ ఘోష్ తుది నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారనే ప్రచారం జరిగింది. అయితే విచారణలో.. సీనియర్ ఇంజినీర్లు, అధికారుల్లో



ఎక్కువమంది గత ముఖ్యమంత్రి సమక్షంలో నిర్ణయాలు జరిగాయని, ఆయన ఆదేశాల మేరకే పలు నిర్ణయాలను అమలుచేశామని చెప్పిన నేపథ్యంలో.. వీటిపై కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ల అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలనే నిర్ణయంతో కమిషన్ ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాళేశ్వరం నిర్మాణం వ్యవహారం లో నిజాన్ని నిగ్గు తేల్చాల్సిందిగా జస్టిస్ పీసీ ఘోష్ అధ్యక్షతన కమిషన్‌ను ఏర్పాటు- చేసింది. దాదాపు ఏడాదిన్నరగా కమిషన్ విచారణ కొనసాగుతోంది. కమిషన్ విచారణ గడువు ఈ నెలాఖరితో ముగియనుంది. అయితే కమిషన్ గడువును ప్రభుత్వం మరో రెండు నెలలపాటు అంటే జూలై 31 వరకు పొడిగిచింది. కమిషన్ విచారణలో భాగంగా బ్యారేజీ నిర్మాణంలో పనిచేసిన ఏఈలు, డీఈలు, ఎస్ఈలతో పాటు- రాష్ట్ర స్థాయి అధికారులందరినీ కమిషన్ విచారించింది. వారి నుంచి అఫిడవిట్లరూపంలో వాంగ్మూలాన్ని స్వీకరించి.. వాటిని క్రాస్ ఎగ్జామిన్ చేయడంతో పాటు- బహిరంగంగా విచారించింది. ప్రాజెక్టులను నిర్మించిన కంపెనీల ప్రతినిధులను కూడా విచారించింది. అలాగే ప్రాజెక్ట్ డిజైన్లు చేసిన కంపెనీల ప్రతినిధులను కూడా కమిషన్ విచారణ చేసింది. ఈ ఏడాది పాటు- సుదీర్ఘంగా జరిపిన ఈ విచారణలో దాదాపు అందరూ కూడా కేసీఆర్ పేరే చెప్పినట్లు తెలుస్తోంది. బ్యారేజీకి సంబంధించిన స్థలాల ఎంపికను ఎవరు చేశారని ప్రశ్నించగా.. ప్రధానంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరునే ప్రస్తావించినట్లు-
సమాచారం. స్థలాల ఎంపిక, బ్యారేజీలకు సంబంధించి కీలక నిర్ణయాలు, చెల్లింపుల నిర్ణయాల్లో కూడా ఆనాటి సీఎం కేసీఆర్, అప్పటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ ప్రమేయంతో జరిగినట్లు- ప్రాథమిక నిర్ధారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ వచ్చినట్లు- తెలుస్తోంది. అలాగే కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపు తుది దశకు చేరుకుంది. ఇప్పటి వరకు వచ్చిన వివరాలతో ఓ నివేదికను కూడా సిద్ధం చేసింది. ఈ ప్రాజెక్ట్‌లో కీలక పాత్ర పోషించిన కేసీఆర్‌ను క్రాస్ ఎగ్జామినేషన్ చేయకుండా నివేదిక ఇస్తే బీఆర్ఎస్ తప్పుడు సంకేతాలను ప్రజల్లోకి తీసుకెళ్లే అవకాశం ఉందని భావించిన కమిషన్.. కేసీఆర్‌ను స్వయంగా విచారించాలని నిర్ణయించింది. అందులో భాగంగానే కేసీఆర్ సహా హరీష్, ఈటలకు నోటీసులు పంపించింది. అయితే కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరవుతారా లేక న్యాయపరంగా ఎదుర్కుంటారా అనేది చర్చనీయాంశంగా మారింది.

## పాతబస్తీ అగ్నిప్రమాదంపై ఉన్నతస్థాయి దర్యాప్తు...

హైదరాబాద్,,**మే 20, ఆంధ్ర ప్రగతి :-**
హైదరాబాద్‌లోని చారిత్రక చార్మినార్ సమీపంలో జరిగిన ఘోర అగ్నిప్రమాదంపై తెలంగాణ ప్రభుత్వం ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించింది. ఈ దుర్ఘటనలో 17 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో, ప్రమాదానికి గల కారణాలను లోతుగా విచారించేందుకు, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు సూచించేందుకు ఆరుగురు సీనియర్ అధికారులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ మంత్రి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మంగళవారం ఈ కమిటీ వివరాలను వెల్లడించారు. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, సహాయక చర్యల్లో వివిధ శాఖల పనితీరుపై ఈ కమిటీ నిశితంగా పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది. అంతేకాకుండా, ఇలాంటి ప్రమాదాలను నివారించడానికి తీసుకోవాల్సిన పటిష్టమైన చర్యలను కూడా సూచించాలని కమిటీని కోరారు.



ఈ కమిటీలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) కమిషనర్ ఆర్.వి. కర్ణన్, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్, ఫైర్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ నాగిరెడ్డి, హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) కమిషనర్ ఎ.వి. రంగనాథ్, తెలంగాణ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (టీజీఎస్పీడీసీఎల్) ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ అలీ ఫారూఖీ సభ్యులుగా ఉన్నారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, సమగ్ర దర్యాప్తు జరపాలని ఆదేశించారు. ఇలాంటి అగ్నిప్రమాదాలు మళ్లీ జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో కూడా అవగాహన కల్పించాలని ఆయన నొక్కి చెప్పారు. కమిటీ నివేదిక అందిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటారు.కాగా, గుల్జార్ హౌస్ చౌరస్తా సమీపంలోని ఒక భవనంలో ఈ అగ్నిప్రమాదం జరిగింది. కింది అంతస్తులో దుకాణాలు ఉండగా, పై రెండు అంతస్తుల్లో వ్యాపారి కుటుంబం నివసిస్తోంది. ప్రమాదం జరిగిన రోజే ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ ఘటనా స్థలాన్ని సందర్శించారు. సోమవారం మృతుల కుటుంబాలను పరామర్శించిన భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఇంత పెద్ద దుర్ఘటన జరిగినా ముఖ్యమంత్రి ఘటనా స్థలాన్ని సందర్శించకపోవడం, సమీక్ష నిర్వహించకపోవడంపై విమర్శలు చేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 21 మే 2025

## ఎన్టీఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో
# మెగా రక్తదాన శిబిరం



**ఆంధ్ర ప్రగతి నందవరం మే 20:** బనగానపల్లె మండలం నందివర్గం గ్రామంలో జూనియర్ ఎన్టీఆర్ జన్మదినం సందర్భంగా ఫ్రెండ్స్ ఫర్ సేవా సమితి వారి సహకారంతో నందివర్గం ఎన్టీఆర్ సేవాసమితి వారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా నందివర్గం మాజీ సర్పంచ్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. దాదాపు 50 మంది ఎన్టీఆర్ అభిమానులు రక్తదానం చేశారు. ఈ రక్తదానం శిబిరంలో నంద్యాల బ్లడ్ సెంటర్ అచ్యుత్ ( అంకన్న ) హాజరయ్యారు. అంకన్న మాట్లాడుతూ రక్తదానం చేయడం వల్ల ఎటువంటి ప్రమాదాలు ఉండవు అది ఒక అపోహ మాత్రమే ఇప్పుడు రక్తదానం చేయడం వల్ల భవిష్యత్తులో మనకు ఎప్పుడైనా అవసరమైనప్పుడు వాడుకోవడానికి భద్రపరచు ఒక ప్రక్రియా అని అన్నారు. ఫ్రెండ్స్ ఫర్ సేవా ఫౌండర్ అయినటువంటి ఫణింద్ర, చైర్మన్ విష్ణు గాయత్రి, ఈ బ్లడ్ డైరెక్టర్ బాపూజీ నాయక్ ,ఈ బ్లడ్ ఇంచార్జ దాన కిషోర్ , ప్రాజెక్టు నేత్ర ఇంచార్జ్ బాబా ఫక్రుద్దీన్, ఎన్టీఆర్ అభిమానులు చంద్రశేఖర్, సురేష్, మౌలాలి, భాష, సూర్య , దేవకుమార్ , సుబ్బరాయుడు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కారించాలి.

**ఆంధ్ర ప్రగతి మహానంది మే 20:**
వ్యవసాయ కూలీల సమస్యలకు పరిష్కారం చూపాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. రామచంద్రుడు కోరారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని పంచాయతీ కార్యదర్శి కార్యాలయంలో మహమ్మద్ ఇర్ఫాన్ కు వినతిపత్రం అందజేశారు. ఉపాధి కూలీల పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలన్నారు. రోజుకు పని దినాల సంఖ్య పెంచాలన్నారు. భూమిలేని నిరుపేదల సంఖ్య కూడా పెరిగిపోతుందని, కౌలు వ్యవసాయం పైన ఆధారపడి బ్రతికే వారికి ప్రభుత్వ పుణ్యమా అంటూ కౌలు గుర్తింపు కార్డులు సక్రమంగా అందడం లేదన్నారు. వ్యవసాయం పై ఆధారపడి రైతులు పండించిన అన్ని రకాల పంటలకు మద్దతు ధరలు లభించక, పెట్టుబడి కోసం చేసిన అప్పులు చెల్లించలేక ఉన్న పొలాలు ,ఇల్లు, భార్యా పిల్లల బంగారు ఆభరణాలు అమ్ముకోవడం, తాకట్టు పెట్టుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. అందుకుప్రధాన కారణం కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు స్వామినాథన్ కమీషన్ సూచించిన విధంగా మద్దతు ధరల చట్టం అమలు చేయకపోవడం, మధ్య దళారులు సిండికేట్ గా ఏర్పడి రైతాంగని దోచుకోవడం వల్లనే రైతాంగం దివాలా తీస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జోక్యం



చేసుకొని రైతాంగం పండించిన పొగాకు, మిర్చి, వరి ధాన్యంతో పాటు అన్ని రకాల పంటలను మద్దతు ధరలతో ప్రభుత్వాలే కొనుగోలు చేయాలని, యజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పెట్టుబడి సహాయంగా ఇస్తామన్నా 20వేల రూపాయలను రైతులకు వెంటనే జమ చేయాలన్నారు. అప్పుల బాధతో ఇబ్బంది పడుతున్న అందరికీ ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు చొప్పున, పంట రుణాలను మాఫీ చేయాలని, పెండింగ్ లో ఉన్న ఉపాధి కూలీల వేతనాలు వెంటనే విడుదల చేయాలని, ఉపాధి కూలీ వేతనాలు పెంచాలని, పేదలు ఇల్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షలు ఇవ్వాలని, స్ గాజులపల్లె -బసవపురం చెరువులకు తెలుగు గంగ కాలవపై ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసి సాగునీరు ఇవ్వాలని తెలిపారు. ఈ సమస్యలన్నీ రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు కోటకొండ భాష,రైతు సంఘం నాయకులు హిమాం హుస్సేన్, మండల నాయకులు వి. మద్దిలేటి, రామసుబ్బయ్య, కేశాలు, మధు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ హత్యాచార కేసులను సత్వరమే పరిష్కరించండి.

### -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 20:**
ఎస్సీ, ఎస్టీ హత్యాచార కేసులును సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బాల నాగన్న, నాగరాజు, కాశన్న, దేవదానం, రవికాంత్ బాబు, రమేష్ నాయక్, వెంకటేష్ నాయక్, మురళి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ హత్యాచార కేసుల వివరాలను ఎప్పటికపుడు విచారించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కేసు వివరాలతో కూడిన నివేదికలను వారం రోజులకు ముందుగానే డివిఎంసి సభ్యులు అందజేయాలని సాంఘిక సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. ఏప్రిల్ 2022 నుండి మార్చి 2025 వరకు 287 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు కాగా 471 మంది బాధితులకు సంబంధించి రూ.6.27 కోట్ల రూపాయల పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంకా ఏప్రిల్-2025 నుండి మే-2025 వరకు 15 మంది పై ఎఫ్ఐఆర్ కాగా 31 మంది బాధితులకు రూ.45.62 లక్షల రూపాయలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అదే విధంగా మిగతా కేసులకు సంబంధించి ఇంకా రూ.1.73 కోట్ల రూపాయాలకు సంబంధించిన ప్రతిపాదనలు పంపడం జరిగిందని, అందుకు సంబంధించిన నగదు విడుదల అయిన వెంటనే బాధితులకు పరిహారం అందజేయడం జరుగుతుందన్నారు. జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు లేవనెత్తిన అంశాలు, గ్రామాల్లో స్మశాన వాటికల ఏర్పాటుపై సంబంధిత ఆర్డీఓలు, అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం ఉపాధి హామీ పనుల్లో స్మశాన వాటికలలో సదుపాయాలను కల్పించడానికి 5 లక్షల నుండి 8 లక్షల వరకు ఇవ్వడం జరుగుతుందని, సంబంధిత నిధులతో క్రీమటోరియం తదితర సౌకర్యాలు ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని అందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని డ్వామా పిడిని కలెక్టర్ ఆదేశించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్ ల్యాగ్ ఖాళీల వివరాలను తెప్పించుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.
సఫాయికర్మాచార్యులకు తగిన సౌకర్యాలు కల్పిస్తాం.
సఫాయి కర్మాచారులు కాలువలు పరిశుభ్రం చేసేటప్పుడు తగిన మాస్కులు, గ్లౌజులు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. అదే విధంగా సఫాయి కర్మాచారులకు సకాలంలో వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఏఎస్పీ మంద జవాలి అల్ఫోన్స్, నంద్యాల, డోన్, ఆత్మకూరు ఆర్డీఓలు విశ్వనాథ్, నరసింహులు, అరుణజ్యోతి, ఐటిడిఎ పిఓ వెంకట శివప్రసాద్, అదనపు మున్సిపల్ కమీషనర్ దాస్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

## జాతి జీవన విధానాన్ని ప్రతిబింబింపచేసేది హైందవ సంస్కృతే.

### -కలమందలపాడులో ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు.

**ఆంధ్ర ప్రగతి మిడుతూరు మే 20:**



జాతి జీవన విధానాన్ని ప్రతిబింపచేసేది హైందవ ధర్మమేనని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మిడుతూరు మండలం కలమందలపాడు గ్రామంలో వెలసిన శివాలయం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మొదటి రోజు తెలుగు పండితులు డాక్టర్ చిన్నావుల వెంకట రాజారెడ్డి శ్రీమద్రామాయణ విశిష్టతపై సుదీర్ఘంగా ప్రవచించారు. తదనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహేష్, వెంకటేశ్వర్లు, ఎల్ నాగన్న, బాబు, శ్రీనివాసులు, నాగార్జునతోపాటు స్థానిక భక్త సమాజం పాల్గొన్నది.

## వీర హనుమాన్ శోభాయాత్ర విజయవంతం చేయండి

### -విశ్వ హిందూ పరిషత్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 20:**



గత 8 సంవత్సరాలు గా హనుమాన్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని విశ్వ హిందూ పరిషత్ , బజరంగ్ దళ్ నంద్యాలవారి ఆధ్వర్యంలో జరిగే వీర హనుమాన్ శోభాయాత్ర ను విజయవంతం చేయాలని నగర అధ్యక్షులు వెంకట సుబ్బయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ హనుమంతుని తలచిన వెంటనే సకల భయాలు తొలగించి విజయం చేకూరుస్తాడని అటువంటి అంజనీ పుత్రుని జన్మదినం సందర్భంగా ప్రతి ఏటా జరిగే శోభాయాత్ర ఈ సంవత్సరం అత్యంత వైభవోపేతంగా జరుపబోతున్నామని తెలిపారు. శోభాయాత్ర సహ ప్రముఖ్ యర్రగుంట్ల రాం ప్రసాద్ మాట్లాడుతూ 22 వ తేదీ గురువారం సాయంత్రం 4 గంటలకు శోభాయాత్ర టెక్కె మార్కెట్ యార్డ్ నుండి ప్రారంభమై ఆద్యంతం కోలాట , చెక్క భజనలతో , హనుమ వేషధారణలతో మరియు దైవ భక్తి పాటలతో హనుమంతుని విగ్రహ ఊరేగింపుతో సాగుతుందని తెలిపారు. బజరంగ్ దళ్ రాష్ట్ర కన్వీనర్ పోలేపల్లి సందీప్ మాట్లాడుతూ.. హిందూ సమాజంలో నింపిన స్ఫూర్తికి కొనసాగింపుగా అత్యంత భారీ సంఖ్యలో హనుమ భక్తులు పాల్గొనే ఈ శోభాయాత్ర లో నంద్యాల నగర వాసులు కుటుంబ సమేతంగా పాల్గొని హనుమంతుని కృపకు పాత్రులు కాగలరని అన్నారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు కాల్వ శేష సాయి , కమ్మయ్య , మోహన్ కిరణ్ , చింతలపల్లె వాసు , హిమ శేఖర్ , వెంకట సుబ్బారెడ్డి తదితర కార్యకర్తలు పాగొన్నారు.

## నంద్యాల పార్లమెంట్ మహానాడు జరుగు స్థల పరిశీలన.

### -టిడిపి జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు మల్లెల రాజశేఖర్ గౌడ్ , ఎన్ఎండి ఫిరోజ్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 20:**నంద్యాల పార్లమెంట్ మహానాడు 2025 జరుగు స్థల ప్రాంగణాన్ని నంద్యాల టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ , జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మరియు నాయకులతో కలిసి నంద్యాల టేక్కే మార్కెట్ యార్డ్ స్థల ప్రాంగణాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లెల రాజశేఖర్ గౌడ్ , ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు టేక్కే మార్కెట్ యాడ్ లో జరుగు పార్లమెంట్ మహానాడు ను జయప్రదం చేయాలని టిడిపి శ్రేణులకు పిలుపునివ్వడం జరిగింది. కనీవిని ఎరగని రీతిలో పార్లమెంట్ మహానాడు జరుగుతుందన్నారు దీనికి పార్లమెంట్ వైజ్ గా 7 నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొంటున్నారన్నారు. ప్రతి ఒక నాయకుడు , కార్యకర్త ఈ మహానాడులో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

# నాలుగు లేబర్ కోడ్ల ను రద్దు చెయ్యాలని కార్మిక సంఘాలు నిరసన.

### -ప్రభుత్వ సంస్థలలో ప్రవేట్ రంగాన్ని అడ్డుకుంటాం.-ప్రభుత్వాన్ని హెచ్చరించిన కార్మిక సంఘాలు.

**ఆంధ్రప్రగతి నంద్యాల మే 20:**
పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు కార్మికులను ఉద్యోగులను నయా బానిసలుగా చేసే నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక సంఘాలు గాంధీ చౌక్ నందు నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సీఐటీయూ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, పట్టణ కార్యదర్శి కే మహమ్మద్ గౌస్, జిల్లా ఉపాధ్యక్షులు తోట. మద్దులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి పి వెంకట లింగం, జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పి మురళీధర్, ఏఐటియుసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను ఎన్నో ఏళ్లుగా సాధించుకున్న హక్కులను నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక హక్కులను నాలుగు కోడ్లుగా విభజించి పరిపాలన చేయాలని ఆలోచన చేయుచున్నది. ఈ కోడ్లు అమలు అయితే దేశవ్యాప్తంగా విద్యుత్, రవాణా,బ్యాంకులో,ఇన్సూరెన్స్ స్టీల్ప్లాంట్ లో పది సంవత్సరాల నుండి అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు కాకుండా విశాఖ స్టీల్ ప్రైవేటు పరం కాకుండా కార్మికులు అడ్డుకుంటున్నారు. ప్రైవేటీకరణ వలన కార్మికులపై, ప్రజలపై మరింత భారం పడుతుంది. ప్రభుత్వ సంస్థలు ప్రైవేట్ కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి పోతే ఆర్థిక సమానతలు మరింత పెరుగుతాయి. ప్రభుత్వం రంగాన్ని కాపాడుకొనిందుకే కార్మికులు సమ్మె చేస్తున్నారు. 15వ కార్మిక మహాసభ సిఫారసులు 1992 సుప్రీంకోర్టు తీర్పును పరిగణములోనికి



తీసుకొని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. భారత కార్మిక మహాసభల సిఫారసు అనుకూలంగా స్కీం వర్కర్లను వర్కర్లుగా గుర్తించి, కనీసం వేతనాలను, సామాజిక భద్రత అమలు చేయాలి. రాష్ట్రంలో దేశంలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. చట్టం ప్రకారము పర్మినెంట్ కార్మికులు చేసి వారికి పర్మినెంట్ కార్మిక వేతనాలు. అలవెన్సులు. బెనిఫిట్. లు ఇవ్వాలి. సుప్రీంకోర్టు కూడా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు చెప్పింది. కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. బిల్డింగ్ ,బీడీ, ఆటో. కార్మిక సంక్షేమ పథకాలను మరియు లేబర్ వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించాలి. రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించిన బిల్డింగ్ కార్మికుల సంక్షేమ నిధిని తిరిగి జమ చేయాలి. ముఠా రవాణా కార్మికులకు కొత్తగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి. ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునర్దించాలి. ఈపిఎస్ కనీస పెన్షన్ 9000 పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్బారావు, గోపాల్,జైలాన్, హుస్సేన్, వెంకట్రావు, అన్వర్ మగుబుల్ బాషా, నారాయణ, మద్దిలేటి మహిళ నాయకురాలు సుబ్బమ్మ, పకీరమ్మ, లక్ష్మీదేవి, అమ్మ కాశమ్మ, నాయకులు రంజిత్, ప్రతాప్, శివరాముడు, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి శ్రామికుల సంఖ్యను గణనీయంగా పెంచండి

**-గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయండి.-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 20:**
గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనులు చేపట్టి ఉపాధి శ్రామికుల సంఖ్యను గణనీయంగా పెంచాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి క్షేత్రస్థాయి అధికారులు, ఎంపీడీవోలు స్పెషల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, హౌసింగ్ ఈఈ శ్రీహరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పనులు చేపట్టి జిల్లాలోని అన్ని గ్రామ పచాయతీలలో ప్రతిరోజు 1.25 లక్షల మంది ఉపాధి శ్రామికులు హాజరయ్యేలా సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు కృషి చేయాలన్నారు. కొలతల ప్రకారం శ్రామికులచే పనులు చేయించి దినసరి సరాసరి రేటు గణనీయంగా పెంచేందుకు ఫీల్డ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు పడుతున్న నేపథ్యంలో పనులు చేసేందుకు ఇది సరైన




సమయమని రోజురోజుకు శ్రామికులను పెంచుకుంటూ పని దినాల లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. నందికొట్కూరు, మిడుతూరు, బనగానపల్లి, బేతంచెర్ల మండలాలలో యావరేజ్ రేటు 262 రూపాయలు కన్నా ఎక్కువగా రావడంలేదని సరాసరి రేటు పెంచేందుకు క్షేత్రస్థాయి ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రద్ధ తీసుకోవాలన్నారు. జిల్లాకు మంజూరు చేసిన ఫారం పాండ్లు, పశువుల నీటి తొట్లు, గోకులం షెడ్లు, సోక్ పిట్స్ తదితర పనులను నిర్దేశించిన లక్ష్యం మేరకు పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. 1000 ఎకరాలు పశుగ్రాస అభివృద్ధికి, 4 వేల ఎకరాలు పండ్ల తోటల అభివృద్ధికి పనులు గుర్తించి పరిపాలనా మంజూరుకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టర్ సంబంధిత అధికారులు ఆదేశించారు.ం

**గృహ నిర్మాణాలు వేగవంతం చేయండి**

రాష్ట్రవ్యాప్తంగా జూన్ 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి ఇళ్లను ప్రారంభిస్తున్న నేపథ్యంలో జిల్లాకు కేటాయించిన 9432 గృహాల లక్ష్యాన్ని ఇళ్ల నిర్మాణాలను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని హౌసింగ్ ఇంజనీర్లు ఎంపీడీఓలను కలెక్టర్ ఆదేశించారు. కేటాయించిన లక్ష్యంలో ఇప్పటివరకు 2950 ఇళ్లు పూర్తి చేశారని మిగిలిన లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు పూర్తిస్థాయి శ్రద్ధ పెట్టాలని సూచించారు. పురోగతి తక్కువగా ఉన్న జూపాడుబంగ్లా, పాములపాడు, ఆళ్లగడ్డ, వెలుగోడు, సిరివెళ్ల తదితర మండలాలలో ఇళ్ల నిర్మాణాల పురోగతి తక్కువగా ఉందని లబ్ధిదారులను మోటివేట్ చేసి ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రూఫ్ స్థాయిలో ఉన్న 1782, రూఫ్ కాస్ట్ లో వున్న 533 గృహాలు వెంటనే పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్లను కలెక్టర్ ఆదేశించారు. అన్ని గృహాలకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వచ్చే నెల 10వ తేదీలోగా పూర్తి చేయాలని హౌసింగ్ ఈఈ లను ఆమె ఆదేశించారు. అలాగే పిఎం జన్మాన్ కింద మంజూరైన 526 గృహాలను కూడా సెప్టెంబర్ 30 నాటికి పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడానికి అదనంగా ఇస్తున్న ఆర్థిక ప్రోత్సాహాన్ని ఎస్సీ, బీసీలకు 50వేలు, ఎస్టీలకు 75వేలు, చెంచు పివిటిజిలకు లక్ష రూపాయలు ఇచ్చే అంశాన్ని లబ్ధిదారులకు వివరించి ఇళ్ల నిర్మాణాలకు ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు.

# శ్రీశైలం ఆలయం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ పై సస్పెన్షన్ వేటు.

**-పది రోజుల క్రితం ఆలయానికి ఇతర మతస్థుల రాక.**

**-వారి వద్ద లభ్యమైన అన్యమత పుస్తకాలు.**

**-ఘటన వెలుగులోకి రావడంతో ఈవో చర్యలు.**



**ఆంధ్ర ప్రగతి శ్రీశైలం మే 20:**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలంలోని మల్లికార్జున స్వామి ఆలయ చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎస్ఓ) అయ్యన్నపై దేవస్థానం కార్యనిర్వహణాధికారి (ఈవో) ఎస్. శ్రీనివాసరావు సస్పెన్షన్ వేటు వేశారు. సీఎస్ఓగా ఉద్యోగ బాధ్యతల పట్ల అయ్యన్న నిర్లక్ష్యంగా వ్యవహరించారనే కారణంతో ఈవో ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.
వివరాల్లోకి వెళితే, సుమారు పది రోజుల క్రితం, ఇతర మతాలకు చెందిన కొందరు వ్యక్తులు ఆలయ సందర్శన కోసం వచ్చారని తెలిసింది. ఆ సమయంలో వారి వద్ద అన్యమతానికి సంబంధించిన పుస్తకాలు ఉన్నట్లు క్యూ లైన్ల వద్ద భద్రతా సిబ్బంది గుర్తించారు. దీంతో సిబ్బంది వారిని అక్కడి నుంచి వెనక్కి పంపించారు. అయితే, ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇతర మతస్థులు శ్రీశైలంలో కలకలం సృష్టించారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో, భద్రతాపరమైన అంశాల్లో సీఎస్ఓ అయ్యన్న నిర్లక్ష్యంగా ఉన్నారని భావించిన ఈవో శ్రీనివాసరావు, ఆయనను సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటనపై తదుపరి విచారణ జరిపే అవకాశం ఉంది.

# తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ లో పనిచేస్తున్న డ్రైవర్స్ కు కనీస వేతనం ఇవ్వాలి.

**-వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి, సీఐటీయూ.**

**ఆంధ్రప్రగతి నంద్యాల మే 20:**
తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ లో పనిచేస్తున్న కెప్టెన్ డ్రైవర్స్ కు కనీస వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ మంగళవారం నాడు నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణ నుండి ర్యాలీ నిర్వహించి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ కార్యాలయంలోని ఏవో రవికుమార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు



జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ, నాగరాజు సిఐటియు జిల్లా కార్యదర్శి వి, బాల వెంకట్ తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ యూనియన్ రాష్ట్ర నాయకులు కిషన్ లు మాట్లాడుతూ తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ లో పనిచేస్తున్న డ్రైవర్స్ కు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26,000 ఇవ్వాలని, అలాగే ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, జీతాలు నాలుగు నెలలు 5 నెలలకు ఒకసారి పడుతున్నాయి అలా కాకుండా ఏ నెల నెల చెల్లించాలని, చట్ట ప్రకారం వీక్లీ ఆఫ్ పండగ, మరియు జాతీయ సెలవు దినాలు అమలు చేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, నాణ్యమైన సెల్ ఫోన్లు ఇచ్చి 5 జి సిమ్ లు ఇవ్వాలని, పొరపాటున ప్రమాదాలు జరిగితే ఏడు లక్షల ఎక్స్గ్రేషియా ఇన్సూరెన్స్ సౌకర్యం అమలు చేయాలని, యూనియన్ రాష్ట్రవ్యాపిత పిలుపులో భాగంగా ఈరోజు నంద్యాల పట్టణంలోని ఈ నిరసన కార్యక్రమం జరుగుతుందని కాబట్టి ఈ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ సి ఐ టి యు అనుబంధం యూనియన్ అధ్యక్షులు కాజా, రఫీ ప్రధాన కార్యదర్శి రామోజీ రాజేంద్రప్రసాద్, ట్రెజరర్, సుభాన్ ,వెంకటేశ్వర్లు, చంద్రమౌళి, రసూల్, ఖాదర్ భాష, మనోహర్, ఖలీఫుల్లా, రత్నాకర్, సంపత్, సురేష్ తోపాటు జిల్లావ్యాప్తంగా ఉన్న తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ లో పనిచేసే కార్మికులు పాల్గొన్నారు.

# శుద్ధజల కేంద్ర నిధుల వినియోగం పై విచారణ జరపండి.

**-మాజీ సర్పంచ్ ఆర్ ఓబుల కొండారెడ్డి.**

**ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల మే 20 :**
మండలం కోటపాడు గ్రామపంచాయతీలో గల శుద్ధ జల కేంద్రానికి సంబంధించి సుమారు 15 లక్షల నిధులు గోల్మాల్ జరిగినట్లు కోటపాడు గ్రామపంచాయతీ రికార్డులు తెలియజేస్తున్నాయి. మాజీ సర్పంచ్ ఆర్ ఓబుల కొండారెడ్డి అను నేను మరియు నా సతీమణి అనంతమ్మ గారు గ్రామపంచాయతీ సర్పంచులు గా ఉన్న సమయంలో ఎస్పీవై రెడ్డి సహకారంతో పాటు సొంత నిధులు వెచ్చించి శుద్ధజల



కేంద్రాన్ని ఏర్పాటు చేశాము. గ్రామ ప్రజలకు శుద్ధజలం అందించే కార్యక్రమం ఏర్పాటు చేశాము. అయితే గ్రామపంచాయతీ సర్పంచ్ భర్త గుర్రప్ప మరియు గ్రామపంచాయతీ కార్యదర్శి షరీఫాబి శుద్ధ జల కేంద్రాన్ని వారు వ్యక్తిగత ఆదాయ వనరుగా మార్చుకొని శుద్ధ జలం ద్వారా వచ్చే ఆదాయాన్ని గ్రామపంచాయతీకి వాడకుండా నిధులు దుర్వినియోగం చేశారు. ప్రతి ఏటా సుమారు 3 లక్షల 50 వేల రూపాయలు వస్తుండగా వారి హయాంలో నేడు సుమారు 15 లక్షల రూపాయల నిధులు గోల్మాల్ జరిగాయి. గ్రామ ప్రజల కోసం ఏర్పాటుచేసిన శుద్ధ జల కేంద్రాన్ని పంచాయతీ కార్యదర్శి మరియు సర్పంచ్ భర్త సొంత ఆదాయ వనరుగా ఏర్పాటు చేసుకొని వ్యక్తిగతంగా డబ్బులు వాడుకొని దుర్వినియోగం చేయడం వల్ల గ్రామపంచాయతీకి తీవ్ర నష్టం వాటిల్లింది. గ్రామపంచాయతీలో శుద్ధ జల కేంద్రం యొక్క మెయింటెనెన్స్ జమ ఖర్చుల వివరాలు ఎక్కడే గాని రికార్డులలో పొందుపరచలేదని 2024 డిసెంబర్ నెల 30వ తేదీ జిల్లా కలెక్టర్ గారికి మరియు డివిజనల్ పంచాయతీ అధికారి వారికి ఫిర్యాదు చేశాను. వారు ఉన్నతాధికారులు మండల స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేసి విచారించమని ఆదేశించారు అయితే ఇంతవరకు అర్జీ పై ఎటువంటి స్పందన లేదు. కావునా ఇప్పటికైనా శిరివెళ్ల మండల ఎంపీడీవో గారైనటువంటి మీరు తక్షణమే నిధుల గోల్మాల్ పై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని కోటపాడు గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ఆర్ ఓబుల కొండారెడ్డి అర్జీ ద్వారా పేర్కొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల సేవలు చిరస్మరణీయం

**-సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 20:** మే 20 న మన దేశ స్వాతంత్ర్య సమరయోధులు బిపిన్ చంద్రపాల్ వర్ధంతి సందర్భంగా మరియు స్వాతంత్ర్య సమరయోధులు ఆంధ్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా
డోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త పి.మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో మే 20 న మన దేశ స్వాతంత్ర్యసమరయోధులు శ్రీ బిపిన్ చంద్రపాల్ గారి వర్ధంతి సందర్భంగా మరియు స్వాతంత్ర్య సమర యోధులు ఆంధ్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు గారి వర్ధంతులను పురస్కరించుకొని వారి చిత్రపటాలకు పూలమాల వేసి ఘణంగా నివాళ్ళు అర్పించి వారిని స్మరించుకున్నారు.
ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూలిమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను, శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని , సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు1) శ్రీ బిపిన్ చంద్ర పాల్ నవంబరు 7, 1858 న బంగ్లాదేశ్ లో జన్మించారు. ఈయన సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు మరియు లాల్ బాల్ పాల్ త్రయంలో మూడవ వాడు. జాతీయోద్యమ పత్రిక వందేమాతరం ను మొదలు పెట్టాడు. తెలుగువారితో సహా ఎందరో భారతీయులను స్వాతంత్ర్య సమర మందు ఉత్తేజితులను చేసాడు. బ్రహ్మసమాజంలో చేరి ఆ సిద్ధాంతాలను ప్రచారం చేశారు. ప్రజలను ఉత్తేజపరిచే ఉపన్యాసకుడిగా పేరొందారు. వందేమాతరం ఉద్యమ వ్యాప్తిలో భాగంగా రాజమండ్రిలో ఈయన ప్రసంగించిన



ప్రాంతాన్ని 'పాల్ చౌక్' అని పిలుస్తున్నారు. మచిలీపట్నంలోని ఆంధ్ర జాతీయ కళాశాల ఈయన ఉపన్యాసాల ప్రభావంతోనే ఏర్పాటు చేయబడింది. ట్రిబ్యూన్, న్యూ ఇండియా, వందేమాతరం మొదలైన పత్రికల్లో ఈయన రచనలు ఎన్నో ప్రచురింపబడినాయి. ఆనాటి రాజకీయాల్లో ప్రధాన పాత్రధారులైన లాలా లజపతిరాయ్, బాలగంగాధర్ తిలక్, బిపిన్ చంద్రపాల్ అనే నాయక త్రయాన్ని 'లాల్, బాల్, పాల్' అని సగౌరవంగా పిలిచేవారు. శ్రీ బిపిన్ చంద్ర పాల్ మే 20, 1932 స్వర్గస్తులైనారు. ఇలాంటి మహనీయులైన స్వాతంత్ర్య సమరయోధులను ఎల్లవేళల స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్తలు డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు. 2) టంగుటూరి ప్రకాశంపంతులు 1872 ఆగష్టు 23 న ప్రకాశంజిల్లా వినోదరాయుని పాలెముగ్రామంలోని యోగి బ్రాహ్మణులైన సుబ్బమ్మ, గోపాల కృష్ణయ్య దంపతులకు జన్మించాడు. ఈయన సుప్రసిద్ధ స్వాతంత్ర్య సమర యోధుడు మరియు ఆంధ్ర రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రి. నిరుపేద కుటుంబంలో పుట్టి, వారాలు చేసుకుంటూ చదువుకుని, ఆంధ్ర రాష్ట్ర మొదటి ముఖ్యమంత్రి అయిన ధీరోదాత్తుడు టంగుటూరి ప్రకాశం పంతులు. వారి ఆశయాలను, నిరాడంబరతను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి పేర్కొన్నారు. ఆయన పేద కుటుంబంలో జన్మించినప్పటికీ కృషి, పట్టుదలతో న్యాయవాదిగా ఎదిగి మద్రాస్, ఢిల్లీలలో మంచి పేరు ప్రఖ్యాతులు సాధించారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో మద్రాసులో సైమన్ కమిషన్‌కు ఎదురు తిరిగి బ్రిటీష్‌వారి తుపాకులకు ఎదురు నిలిచి గుండె చూపి తనను కాల్చమని ధైర్యంగా నిలిచిన వ్యక్తి ప్రకాశం పంతులు అని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రకేసరి గా బిరుదు పొందిన వ్యక్తిగా ఆయన్ను కొనియాడారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో టంగుటూరు ప్రకాశం పంతులు పాత్ర కీలకమైందన్నారు. 1916 నుంచి ప్రతి ఉద్యమంలో పాలుపంచుకున్నారని తెలిపారు. 1928లో సైమన్ కమిషన్ గోబ్యాక్ అనే నినాదంతో ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. ఈ ఉద్యమంలో బ్రిటీష్ పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా తన ఛాతిని తుపాకీ గుండ్లకు ఎదురు నిలిచి చూపించారని, దీంతో ఆయన ఆంధ్రకేసరిగా పేరుపొందారని తెలిపారు. మద్రాసు నుంచి విడిపోయిన తరువాత ఆంధ్ర రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా ప్రకాశం పంతులు పని చేశారని, పరిపాలనాపరంగా ఎన్నో నూతన సంస్కరణలు తీసుకొచ్చారని తెలిపారు. ఆంధ్ర రాష్ట్రంలో ప్రకాశం బ్యారేజి నిర్మాణంతో పాటు వ్యవసాయ రంగంలో, అలాగే సూక్ష్మ సేద్యంలో ఎన్నో మార్పులు తీసుకు వచ్చారన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో సత్యాగ్రహ ఉద్యమంలో కూడా ఆయన పాల్గొన్నారని తెలిపారు. ఈయన 20-5-1957 న స్వర్గస్తులైనారు. ఈయన ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్లాలని ,సామాజిక కార్యకర్త డోన్ పి మహమ్మద్ రఫి సూచించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో వారి పోరాటాలు, త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం మన అందరి పై ఎంతైనా ఉందన్నారు.

# నంద్యాల బైటి పేట నందు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్.

**-సరైన ధ్రువపత్రాలు లేని 10 మోటార్ సైకిల్లు 02 ఆటోలు స్వాధీనం.**

**-శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలకు పోలీసులు అండగా ఉంటారనే భరోసా కల్పించేందుకు కార్డెన్ సర్చ్ ఆపరేషన్.**

**-చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే రౌడీ షీట్ ఓపెన్.. పీడీ యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరిక.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ మే 20:**
నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి జావళి ఆల్ఫోన్స్ సూచనలతో నేటి తెల్లవారుజామున జిల్లా పట్టణ కేంద్రంలోని బైటి పేట నందు నంద్యాల వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పోలీసులు, క్యూఆర్టి సిబ్బంది బృందాలుగా ఏర్పడి కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది.
ఈ సెర్చ్ ఆపరేషన్ నందు అనుమానితుల ఇల్లు, అనుమానిత వ్యక్తులు, రౌడీ షీటర్లు నేరచరిత్ర గల వారి ఇళ్లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానితులు, నేరచరిత్ర గలవారు, రౌడీషీటర్లు ఏదైనా నేరాలలో పాల్గొంటున్నారని అనుమానంతో వారి వేలిముద్రలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ గారు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు బైటి పేటలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగిందని ఇందులో అనుమానితులు మరియు నేరచరిత్ర గలవారు, రౌడీ షీటర్ల ఇళ్లని తనిఖీచేసి సరైన ధ్రువపత్రాలు లేని 10 బైక్ లు 2 ఆటో లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. అనంతరం బైటి పేట లోని ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి పత్రాలు లేని వాహనాలను కొనడం, తాకట్టు పెట్టుకోడం, దొంగలించడం లాంటి పనులు చేయరాదని,గంజాయి రవాణా ,విక్రయం లాంటి నేరాలు చేస్తే నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేసి రౌడీ షీట్లు ఓపెన్ చేసి పీడీ ఆక్ట్ పెడతామని హెచ్చరించారు. మరియు ప్రస్తుతం సమాజంలో జరిగే నేరాలపై అప్రమత్తంగా ఉండాలని రోడ్డు ప్రమాదాలు, మహిళలపై జరిగే నేరాలు, సైబర్ క్రైమ్ నేరాలు మొదలగు వాటిపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని తెలియజేశారు.
రాత్రి 10 తరువాత అనవసరం గా బయట తిరిగితే బౌండ్ ఓవర్ కేసు లు పెడతామని రౌడీషీటర్ల మీద మరియు సస్పెక్ట్ షీటర్ల కదలికల మీద గట్టి నిఘా ఉంచడంతోపాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
బుధవారం 21 మే 2025

# ముందుకు కదలని వీఆర్వో ల పదోన్నతుల దస్త్రం.

**-అయోమయం లో 150 మంది వీఆర్వో లు. -పట్టించుకోని జిల్లా రెవిన్యూ యంత్రాంగం.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 20:**
కర్నూలు, నంద్యాల జిల్లాలో 150 మంది వీఆర్వోల పదోన్నతుల దస్త్రం ముందుకు కదలడం లేదు. సచివాలయ వ్యవస్థ ఏర్పడిన తొలినాళ్లలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 469 మందిని గ్రేడ్-2 వీఆర్వోలను నియమించారు. రెండేళ్ల తర్వాత పదోన్నతి ఇస్తా మని గత ప్రభుత్వం 2023లో జీవోను విడుదల చేసింది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 150 గ్రేడ్-1 వీఆర్వో పోస్టులు ఖాళీలు ఉన్నాయి. గత ప్రభుత్వం పట్టించుకోలేదు.కూటమి' ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రేడ్-2 వీఆర్వోలు ప్రస్తుత కలెక్టర్ రంజిత్ బాషాను కలిసి గోడు వెళ్లబోసుకున్నారు. జీవో ప్రకారం అర్హుల జాబితాను సిద్ధం చేయాలని గత సంవత్సరం అక్టోబరు పదో తేదీన జిల్లా కలెక్టర్ ఉత్తర్వులి చ్చారు. ప్రస్తుత సంవత్సరం జనవరి ఏడో తేదీకి సీనియారిటీ జాబితా తయారు చేశారు. 150 ఖాళీలకు రోస్టర్ తయారు చేసి దాని ఆధా రంగా అర్హులతో తుదిజాబితాను మార్చి నెల 25వ తేదీ నాటికి ఒక వారం అనగా 03.04.2025 అభ్యంతరాల గడువుతో సిద్ధం చేశారు. ఒక వారం అభ్యంతరాల




వ్యవధి పూర్తయిన తర్వాత వారు ఏప్రిల్ 19 వరకు ఆలస్యం చేసి ఏప్రిల్ 19న వచ్చినా ఎస్సీ రిజర్వేషన్ విభజన ఉత్తర్వులు సాకుగా చుయించి 30 ఏప్రిల్ న సవరించబడిన తుదిజాబితాను ఒక వారం అభ్యంతరాల గడువుతో సిద్ధం చేసి విడుదల చేసారు.మే 9 నాటికి ఒక వారం అభ్యంతరాల వ్యవధి పూర్తయిన ఇప్పటి వరకు పదోన్నతులు కల్పించలేదు. కలెక్టర్ ఈ ఫైల్‌ను ఆమోదించారని సమాచారము. కానీ సంబంధిత అధికారులు ప్రొసీడింగ్స్ ఇవ్వడానికి ఆలస్యం చేస్తున్నారు. వీరితో పాటు మొదలయిన జనవరిలో జూనియర్ అసిస్టెంట్ నుండి సీనియర్ అసిస్టెంట్ పదోన్నతులు పూర్తయ్యాయి. శ్రీకాకుళం జిల్లా వీఆర్వో గ్రేడ్ 2 నుండి గ్రేడ్ 1 వరకు ప్రమోషన్లు కేవలం 2 నెలల్లోనే పూర్తయ్యాయి. కలెక్టర్ చోరవ తీసొని ప్రమోషన్లు ఇవ్వాల్సిందిగా పలువురు సచివాలయ వీఆర్వో లు కోరుతున్నారు.

# నంద్యాలలో ఏసిబి సోదాలు..

## పెద్ద మొత్తంలో బయటపడ్డ బంగారం




**ఆంధ్ర ప్రగతి మహానంది మే 20:** నంద్యాలలో ఏసిబి అధికారులు మంగళవారం సోదాలు నిర్వహించారు. ఈనెల 16వ తేదీన రుద్రవరం మండలం చిన్న కమ్మలూరు కు చెందిన రైతు లింగస్వామి, రామకృష్ణ ఆచారి నుండి లంచం తీసుకుంటూ ఉండగా విద్యుత్ శాఖ అధికారి ఏ డి ఏ రవికాంత్ చౌదరి, మరో వ్యక్తిని ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన అనంతరం కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్కు ఆదేశించారు. అనంతరం ఏసీబీ డి. ఎస్. పి సోమన్న ఆధ్వర్యంలో ఏడిఏ రవికాంత్ చౌదరి ఆయన భార్య హిమబిందుకు సంబంధించి లాకర్లను తనిఖీ చేయగా దాదాపు 2 కిలోల 80 గ్రాముల బంగారు ఆభరణాలు గుర్తించినట్లు సమాచారం. దీంతోపాటు నంద్యాల సమీపంలోని రైతు నగరంలో ఒక ప్లాట్ , నివాస భవనాన్ని గుర్తించినట్లు సమాచారం. ఇప్పటికే ఏసీబీ అధికారులు కూలంకషంగా దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. విచారణలో మరిన్ని విశేషాలు బయటకు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. అవినీతి అక్రమాలకు సంబంధించి మహానంది, బండి ఆత్మకూరు, రుద్రవరం, నంద్యాల, ఆళ్లగడ్డ తదితర ప్రాంతాల్లో పనిచేస్తున్న అధికారుల వివరాలు కొరకు ఆరా తీసినట్లు సమాచారం. ఈ దాడుల్లో ఎసిబి డిఎస్పి సోమన్న తో పాటు సిఐ కృష్ణయ్య పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఐ సీనియర్ నాయకులు మల్కాపురం మద్దిలేటి మృతి.

**-ఎర్ర జెండా కప్పి నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు.**

**ఆంధ్ర ప్రగతి డోన్ మే 20:**
డోన్ మండలం చిన్న మల్కాపురం గ్రామ నివాసి సిపిఐ సీనియర్ నాయకులు వట్టి వల్ల మద్దిలేటి అనారోగ్యంతో ఉదయం 7 గంటల సమయంలో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సిపిఐ నంద్యాల జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కలచాట్ల రాధాకృష్ణ, పెద్ద మల్కాపురం సిపిఐ నాయకులు భాష, సిపిఐ కార్యకర్త ట్రాక్టర్ శీను, సిద్దు లు మృతదేహంపై ఎర్ర జెండా కప్పి పూలమాలవేసి నివాళులర్పించి మౌనం



పాటించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శిఎన్. రంగ నాయుడు, రాధాకృష్ణ మాట్లాడుతూ మల్కాపురం గ్రామానికి చెందిన వట్టి వల్ల గొల్ల మద్దిలేటి డోన్ నియోజకవర్గం లో భూస్వామ్య పెత్తందార విధానాలను వ్యతిరేకంగా జరిగే పోరాటంలో అమరజీవి కామ్రేడ్ నక్కి రామన్న సహచరత్వంతో ఎర్రజెండా ఉద్యమానికి ఆకర్షితుడై డోన్ లో జరిగిన అనేక పోరాటాలకు పాల్గొని ఎర్ర జెండా ఎదుగుదలకు తన వంతుగా కృషి చేసిన గొప్ప వ్యక్తి, కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తగా నిబద్ధతతో పార్టీ ఆశయాలను, నిర్ణయాలను అమలు చేస్తూ పార్టీ ఆశయ సాధన కోసం కడవరకు పోరాడిన కమ్యూనిస్టుగా గుర్తింపు కలిగిన వ్యక్తి అని మాటకు,విలువలకు,కట్టుబడి న కమ్యూనిస్టు కార్యకర్త మరణం తీరనిలోటని వారు ఆవేదన వ్యక్తం చేశారు చిన్న మల్కాపురం గ్రామంలో ఒకే కుటుంబం ఎర్రజెండా పట్టి చివరి వరకు ఎర్రజెండాతోనే ఉన్న ఏకైక కార్యకర్త అని ఆయన మరణం పార్టీకి తీరని లోటని వారన్నారు.ఆయన మృతి పట్ల సిపిఐ నంద్యాల జిల్లా సమితి డోన్ మండల సమితి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.

# పెండింగ్ వేతనాలు బిల్లులు విడుదల చేయండి.

**-డి ఈ ఓ కు ఏఐటియుసి వినతి.**



**ఆంధ్రప్రగతి నంద్యాల మే 20:** రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకం లో పనిచేస్తున్న కార్మికులకు గత ఐదు మాసాలుగా బిల్లులు వేతనాలు పెండింగ్లో ఉండడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తక్షణమే బిల్లులు విడుదల చేయకపోతే తప్పదని, ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలో కేజీబీవీ టైప్ 4 టైప్ 3 ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అపాయింట్ అయ్యారని ఇంతవరకు వేతనాలు విడుదల చేయకపోవడం ఎంతవరకు సమంజసం అని వీరి వేతనాలు కూడా తక్షణమే విడుదల చేయాలని కోరుతూ నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారి జనార్ధన్ రెడ్డి కి ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు పట్టణ కార్యదర్శి శ్రీనివాసులు వినతి పత్రం అందించి మాట్లాడారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఏడు మాసలుగా కార్మికులకు రావాల్సిన వేతనాలు విడుదల చేయకపోవడం తగదన్నారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు మోడల్ స్కూల్ హాస్టల్, కేజీబీవీ ఉద్యోగులకు విద్యా సంవత్సరం ప్రారంభం నుండి వేతనాలు విడుదల చేయకపోతే వారి కుటుంబాలు ఎలా గడవాలని వారు ప్రశ్నించారు.. పనిచేయకపోతే బెదిరింపులకు గురి చేసే అధికారులు వేతనాలు విడుదల చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని వారు అన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న కార్మికుల వేతనాలు విడుదల చేయాలని వారి డిమాండ్ చేశారు.. ఈ విషయంపై రాష్ట్ర విద్యాశాఖ అధికారి విచారణ జరిపించి బిల్లులు వేతనాలు విడుదల చేయాలని వారు కోరారు లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పిలుపునిస్తామని వారు హెచ్చరించారు.

# బోరుగడ్డ అనిల్ కు 14 రోజుల రిమాండ్

వైసీపీ నాయకుడు, రౌడీ షీటర్ బోరుగడ్డ అనిల్‌ను వరుసగా కేసులు చుట్టుముడుతున్నాయి. ఒకదాని తర్వాత మరొకటి అన్నట్లుగా పలు కేసుల్లో అనిల్ నిందితుడిగా ఉండటంతో పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో తాజాగా బోరుగడ్డ అనిల్‌కు గుంటూరు ఆరవ అదనపు కోర్టు న్యాయమూర్తి 14 రోజుల రిమాండ్ విధించారు.తన స్థలానికి సంబంధించిన సర్టిఫికెట్ ఇవ్వాలంటూ పెదకాకాని మండల సర్వేయర్ మల్లికార్జునరావును 2016 మే 9న అనిల్ బెదిరించాడు. అప్పట్లో సర్వేయర్ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసులో అనిల్ గత ఎనిమిది సంవత్సరాలుగా కోర్టు వాయిదాలకు హాజరు కాలేదు.

# ప్రొద్దుటూరు మహానాడు కు వేలాదిగా తరలి వచ్చిన పసుపు సైన్యం





**ఆంధ్ర ప్రగతి పొద్దుటూరు మే 20:**
నియోజకవర్గ పరిధిలోని యర్రగుంట్ల - జమ్మలమడుగు బైపాస్ రోడ్డు భారత్ కళ్యాణమండపము ఆవరణం నందు ఎంఎల్ఏ నంద్యాల వరదరాజులరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన నియోజవర్గ మహానాడు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన టిడిపి పోలీట్ బ్యూరో సభ్యుడు, కడప జిల్లా అధ్యక్షుడు రెడ్డప్పా శ్రీనివాసులరెడ్డి, పరిశీలకులు మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ చౌదరి, ఏ వి ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ప్రొద్దుటూరులో జరగవలసిన పలు అభివృద్ధి పనులను ప్రతిపాదించి బలపరచిన పలువురు నాయకులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన కార్యకర్తలు ప్రజలు 1.తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకారామారావు కు భారతరత్న ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదనను బలపరచిన మాజీ పట్టణ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు - ఏకగ్రీవంగా ఆమోదించిన ప్రజలు. 2.కుందూ పెన్నా కాలువ నిర్మాణ పనులు వెంటనే చేపట్టాలని, ప్రజలకు నీటికొరత లేకుండా చేయాలని ప్రతిపాదనను బలపరచిన మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి - ఏకగ్రీవంగా ఆమోదించిన ప్రజలు. 3.ప్రొద్దుటూరు పరిసర ప్రాంతాలలో మురుగునీరు పారుదల వ్యవస్థ మెరుగుదల కొరకు పనులు చేపట్టాలని ప్రతిపాదనను బలపరచిన తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి - ఏకగ్రీవంగా ఆమోదించిన ప్రజలు. 4.కడప జిల్లాలో ఉక్కు కర్మాగారాన్ని నిర్మిస్తే ప్రత్యక్షంగా 10వేల కుటుంబాలకు పరోక్షంగా 20వేల కుటుంబాలకు ఉపాధి కలిపించే ఉక్కు కర్మాగారమును ప్రొద్దుటూరు జమ్మలమడుగు మధ్య సునాపరాళ్లపల్లె గ్రామం వద్ద



నిర్మానించాలని ప్రతిపాదనను బలపరచిన పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి - ఏకగ్రీవంగా ఆమోదించిన ప్రజలు. 5.మహిళల సాధికారతే లక్ష్యాంగా ప్రొద్దుటూరులోఅపేరల్ యూనిట్ - వస్త్ర, దుస్తుల పరిశ్రమను నిర్మించి ఆర్థిక చేయూతను కల్పించాలని ప్రతిపాదనను బలపరచిన మాజీ ఎమ్మెల్సీ, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య - ఏకగ్రీవంగా ఆమోదించిన ప్రజలు. 6.స్వర్ణ కార్మికుల కోసం - స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణా ఇచ్చి ఎం ఎస్ ఎం ఈ - క్లస్టర్ ఏర్పాటు చేయాలని, కార్మికులకు అవసరమైన పనిముట్లు అందించే విధంగా భవన సముదాయం ఏర్పాటుచేయాలని ప్రతిపాదనను బలపరచిన తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సీఎం సురేష్ నాయుడు - ఏకగ్రీవంగా ఆమోదించిన ప్రజలు 7.స్పోర్ట్స్ కాంప్లెక్స్ - క్రీడా భవనం , ఎన్నికల ప్రచారం సందర్భంలో గౌరవ చంద్రబాబు నాయుడు స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మనించి క్రీడాలను ప్రోత్సహిస్థామని హామీ ఇచ్చినారు - సదరు హామీ మేరకు తక్షణమే క్రీడా భవనాన్ని నిర్మించాలని ప్రతిపాదనను బలపరచిన మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఆసం రఘురామిరెడ్డి - ఏకగ్రీవంగా ఆమోదించిన ప్రజలు. 8.ప్రొద్దుటూరులో ప్రభుత్వ మెడికల్ కాలశాల ఏర్పాటు - 2024 శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రొద్దుటూరులో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తామని గౌరవ చంద్రబాబు నాయుడు గారు హామీ ఇచ్చి ఉన్నారు - సదరు హామీ మేరకు ప్రొద్దుటూరులో వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని ప్రతిపాదనను బలపరచిన నాయకుడు బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి ఏకగ్రీవంగా ఆమోదించిన ప్రజలు. 9.నూతన కూరగాయల మార్కెట్ నిర్మించి చిన్నపాటి వ్యాపారస్తులకు చేతోడుగా నిలవాలని ప్రతిపాదనను బలపరచిన తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వియస్ ముక్తియార్ - ఏకగ్రీవంగా ఆమోదించిన ప్రజలు. 10.ప్రొద్దుటూరు నలువైపుల రోడ్ల విస్తరణ - ముఖ్యంగా కొర్రపాడురోడ్డు, మైదుకూరురోడ్డు,హెూమస్ పేట రోడ్డు,శ్రీరాములపేట రోడ్డు, గంగమ్మదేవాలయం వీధి రోడ్లను విస్తరణ చేసి అభివృద్ధి చేయాలని ప్రతిపాదనను బలపరచిన రాష్ట్ర వాల్మీకి బోయ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు ఏకగ్రీవంగా ఆమోదించిన ప్రజలు. 11. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం వారి చేతోడుగా ఉండేందుకు కార్మిక భవనాన్ని నిర్మించాలని ప్రతిపాదనను బలపరచిన టి ఎన్ టి యు సి కడప జిల్లా అధ్యక్షుడు కుతుబుద్దీన్ - ఏకగ్రీవంగా ఆమోదించిన ప్రజలు12.చేనేత కార్మికుల కోసం క్లస్టర్ ఏర్పాటు - మరియు జీవనోపాధి కల్పించాలని ప్రతిపాదనను బలపరచిన బిసి నాయకుడు బొర్రా రామాంజనేయులు - ఏకగ్రీవంగా ఆమోదించిన ప్రజలు సదరు మహానాడు కార్యక్రమంలో నాయకులు మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచ్లు,మండల గ్రామ,స్థాయి నాయకులు, వేలాదిగా కార్యకర్తలు నందమూరి అభిమానులు పాల్గొన్ని జయప్రదం చేశారు.

# విద్యావకాశాలను మైనారిటీలు అందిపుచ్చుకోవాలి.!

**-విద్యతోనే ఉన్నత స్థాయి సాధ్యం. -రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

**-డీ ఎస్ సి ఉర్దూ మెటీరియల్ విడుదల చేసిన మంత్రి ఫరూక్.**

**ఆంధ్ర ప్రగతి అమరావతి మే 20:**
మైనారిటీలు విద్యావకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. మంగళవారం అమరావతి వెలగపూడి సచివాలయంలో మూడవ బ్లాక్ లో మైనారిటీ మంత్రిత్వ శాఖ పేషీ కార్యాలయంలో మైనారిటీల విద్యాభివృద్ధి కేంద్రం( సి ఈ డి ఎం) తయారుచేసిన డి ఎస్ సి కోచింగ్ ఉర్దూ మెటీరియల్‌ను మంత్రి విడుదల చేసి అభ్యర్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యతోనే ఉన్నత స్థాయి సాధ్యం అవుతుందని, సమాజంలో ఏ రంగంలో రాణించాలన్నా విద్య అవసరం, ఆవశ్యకత ఎంతో ముఖ్యమని అన్నారు. స్టడీ మెటీరియల్ విడుదల చేసి,డి



ఎస్ సి కోచింగ్ నాణ్యత గురించి మంత్రి ఫరూక్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కోచింగ్ ప్రమాణాలు బాగున్నాయని మంత్రితో విద్యార్థులు చెప్పారు. డి ఎస్ సి అభ్యర్థులు చదువును ఇష్టపడాలని, విజయం సాధించడానికి దృఢ సంకల్పంతో కష్టపడి పనిచేయాలని మంత్రి సూచించారు. ఉన్నత పదవుల్లో మైనారిటీల ప్రాతినిధ్యం ఒక్క శాతం కూడా లేదని, విద్యా సముపార్జనతో ఉన్నత లక్ష్యాలను సాధించి పౌర సేవలకు సిద్ధం కావాలని మంత్రి ఫరూక్ పిలుపునిచ్చారు.డి ఎస్ సి లో మంచి ఫలితాలు సాధించేందుకు బహిరంగ మార్కెట్లో ఉర్దూ మీడియం కు సంబంధించి స్టడీ మెటీరియల్ కొరత తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకంగా మెటీరియల్ తయారు చేయించడం జరిగిందని, ఉర్దూ మీడియం విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి ఫరూక్ కోరారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఫరూఖ్ షుబ్లి సిఈడిఎం డైరెక్టర్ యాకూబ్ బాషా, వక్ఫ్ బోర్డు సీఈవో మొహమ్మద్ అలీ, వక్ఫ్ సర్వే కమిషనర్ షరీన్ బేగం తదితరులు పాల్గొన్నారు.

# యూ ట్యూబర్ జ్యోతి మల్హోత్రా పై ప్రశ్నలు

## లోతుగా దర్యాప్తు చేస్తున్న అధికారులు -పాక్ ఇంటిలిజెన్స్‌తో ఉన్న సంబంధాలపై ఆరా

న్యూఢిల్లీ,,**మే 20, ఆంధ్ర ప్రగతి :-**
హర్యానాకు చెందిన యూట్యూబర్ జ్యోతి మల్హోత్రాపై దేశద్రోహం ఆరోపణలతో విచారణను భారత ఇంటెలిజెన్స్ ముమ్మరం చేసింది. ఈ కేసులో పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్, ఢిల్లీలోని పాక్ హైకమిషన్ అధికారుల పాత్రను లోతుగా పరిశీలిస్తుంది. ఈ కేసును ఫెడరల్ యాంటీ టెర్రర్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీకి అప్పగించాలని ఆలోచనలో కేంద్ర హోం శాఖ ఉంది. ఈ ఏజెన్సీ దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన కేసులను మరింత లోతుగా దర్యాప్తు చేస్తుంది. కాగా, పాకిస్తాన్ ఇంటెలిజెన్స్ ఆపరేటివ్స్‌తో జ్యోతి మల్హోత్రాకు ఉన్న సంబంధాలు, ఆమె అంతర్జాతీయ పర్యటనలు, సమాచార బదిలీపై మరిన్ని వివరాలను సేకరించడానికి ఈ ఏజెన్సీ ఎం-కై-÷-వరీ చేయనుంది. అయితే, జ్యోతి మల్హోత్రా వెనుక భారీ కుట్ర దాగి ఉందని భారత ఇంటెలిజెన్స్ వర్గాలు అనుమానిస్తున్నాయి. యూట్యూబర్ జ్యోతితో సహా మొత్తం 14 మంది పాక్ గూఢచారులను ఉత్తరప్రదేశ్, పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో అరెస్టు చేశారు. ఈ వ్యక్తులు పాకిస్తాన్ ఐఎస్ఐకి ఏజెంట్లు-గా, ఇన్ఫార్మర్లుగా పని చేసినట్లు విచారణలో తేలింది. గత రెండు వారాలుగా నార్త్ ఇండియాలోని వివిధ ప్రాంతాల్లో ఈ అరెస్టులు కొనసాగాయి. దర్యాప్తు సంస్థలు జ్యోతి మల్హోత్రాతో సంబంధం ఉన్న దేశంలోని ఇతర వ్యక్తులను కూడా విచారణ చేస్తున్నారు. ఈ కుట్రలో పాకిస్తాన్ హైకమిషన్ అధికారుల పాత్రపై కూడా ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా పై



అధికారులు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు. ఎన్ఐఏ, ఇంటెలిజెన్స్ బ్యూరో అధికారులు వివిధ కోణాల్లో ఆమె నుంచి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేస్తున్నారు. పాకిస్థాన్, చైనా, బంగ్లాదేశ్, దుబాయ్‌ల్లో ఆమె చేసిన పర్యటనలపై వారు ప్రధానంగా దృష్టిసారించారు. నిందితురాలిని విచారించేందుకు ఎన్ఐఏ బృందం ఇక్కడికి వచ్చిందని హిస్సార్ ఎస్పీ శశాంక్‌కుమార్ సావన్ మీడియాకు వెల్లడించారు. ఇప్పటివరకు సేకరించిన సమాచారం ప్రకారం 2018లో ఆమెకు పాస్‌పోర్టు వచ్చింది. 2028 వరకు దానికి గడువు ఉంది. పాస్‌పోర్టు వచ్చినప్పటినుంచి ఆమె పాకిస్థాన్, చైనా, దుబాయ్, థాయ్‌లాండ్, బంగ్లాదేశ్, భూటాన్, నేపాల్, ఇండోనేసియాల్లో ప్రయాణించింది. ఆ పర్యటనల గురించి సమాచారం సేకరిస్తున్నాం అని ఓ అధికారి వివరాలు వెల్లడించారు. ఈ కేసును ఫెడరల్ యాంటీ టెర్రర్ ఇన్వెస్టిగేటింగ్ ఏజెన్సీకి అప్పగించే అంశాన్ని హోంశాఖ పరిగణనలోకి తీసుకోవచ్చు. పాక్ హైకమిషన్ అధికారులు, పాక్ ఇంటిలిజెన్స్ విభాగానికి చెందిన వ్యక్తులు.. ప్రచారం కోసం, సమాచారాన్ని సేకరించడానికి ఇన్‌ఫ్లుయెన్సర్లు, యూట్యూబర్లను ఉపయోగించు కుంటున్న కుట్ర కోణాన్ని దర్యాప్తు చేసేందుకు ఆ మేరకు నిర్ణయం తీసుకోవచ్చని తెలుస్తోందని సమాచారం. తాజా అరెస్టులతో భారత్‌లో గూఢచర్యం నెట్‌వర్క్‌ను నిర్వహించడానికి సాంకేతికతను ఉపయోగించుకుంటున్న తీరు బయటపడిందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. పాక్-అఫ్గాన్ సరిహద్దు వరకు జ్యోతికి సంబంధాలు ఉన్నాయని తెలిపాయి. ఆ సరిహద్దు ప్రాంతం ఉగ్రవాద కార్యకలాపాలకు పేరు పొందింది. అలాగే మనుషుల సంచారంపై ఆంక్షలు ఉన్నాయి. పాకిస్థాన్‌తో సంబంధం ఉన్న గూఢచర్య నెట్‌వర్క్‌పై అధికారులు ఉక్కుపాదం మోపుతున్నారు. రెండు వారాల వ్యవధిలో యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా సహా 12 మందిని అరెస్టు చేశారు. పంజాబ్‌లో ఆరుగురు, హరియాణాలో ఐదుగురు, ఉత్తర్‌ప్రదేశ్‌లో ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో
ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు- అధికారులు తెలిపారు. నిందితులు పాక్ నిఘా వర్గాలకు సున్నితమైన సమాచారాన్ని చేరవేస్తున్నట్లు- ఇప్పటివరకు చేపట్టిన దర్యాప్తులో వెల్లడైందన్నారు. వారి ఆర్థిక లావాదేవీలను సునిశితంగా పరిశీలిస్తున్నామని, ఎలక్ట్రానిక్ పరికరాల ఫోరెన్సిక్ విశ్లేషణ కూడా జరుగుతోందని చెప్పారు.

## ఎట్టకేలకు జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ఎన్నిక

### జనసేనకి చెందిన గోవింద్‌రెడ్డి ఏకగ్రీవం

విశాఖపట్టణం,**మే 20, ఆంధ్ర ప్రగతి :-**
ఉత్కంఠ రేపుతూ వచ్చిన గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ జీవీఎంసీ డిప్యూటీ మేయర్ ఎన్నిక ఎట్టకేలకు ముగింది.. విశాఖ డిప్యూటీ మేయర్‌గా జనసేన పార్టీకి చెందిన కార్పొరేటర్ గోవింద్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.. అలకవీడి కౌన్సిల్ సమావేశానికి టీడీపీ సభ్యులు 59 మంది హాజరయ్యారు.. సోమవారం కోరం లేక విశాఖ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా పడిన విషయం విదితమే.. సోమవారం జరగాల్సిన ఈ ఎన్నిక కోరం లేకపోవడంతో ఉన్నతాధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. జీవీఎంసీ డిప్యూటీ- మేయర్ ఎన్నికకు మొత్తం 56 మంది కార్పొరేటర్లు కావాల్సి ఉండగా..



నిన్ని జరిగిన ప్రత్యేక సమావేశానికి 54 మంది కార్పొరేటర్లు మాత్రమే హాజరయ్యారు. దీంతో డిప్యూటీ- మేయర్ ఎన్నికమంగళవారానికి వాయిదా పడింది.. అయితే, కోరం లేక ఎన్నిక నిలిచిపోవడంపై టీడీపీ, జనసేన హైకమాండ్ సీరియస్ అయ్యింది.. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ రంగంలోకి దిగారు.. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సహా పలువురు నేతలతో వరుస సమావేశాలు నిర్వహించారు.. అసంతృప్త కార్పొరేటర్లను బుజ్జగించి దారిలోకి తీసుకొచ్చారు ఎమ్మెల్యేలు.. దీంతో, ఇవాళ 59 మంది కార్పొరేటర్లు కౌన్సిల్ సమావేశానికి హాజరుకావడం.. కోరం ఉండడంతో.. డిప్యూటీ- మేయర్ ఎన్నికను పూర్తి చేశారు.. గత జీవీఎంసీ ఎన్నికల్లో మేయర్, డిప్యూటీ మేయర్ పీఠాలను అప్పట్లో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది... అయితే జీవీఎంసీ మేయర్ హరి కుమారిపై కూటమిలోని పార్టీలకు చెందిన కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి.. మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు.. మేయర్‌గా టీడీపీ నేత ప్రమాణస్వీకారం చేశారు.. అలాగే డిప్యూటీ- మేయర్‌పై సైతం అవిశ్వాస తీర్మానం పెట్టారు.. కూటమిలో పదవుల పంపకాల్లో భాగంగా.. డిప్యూటీ- మేయర్ పదవి జనసేన పార్టీకి కేటాయించాలని నిర్ణయించినా.. కొందరు ఆ నిర్ణయాన్ని వ్యతిరేకండంతో కాస్త ఆలస్యం అయ్యింది..

-------------

## తిరువూరు నగర పంచాయతీ వ్యవహారం

### ఛైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా

విజయవాడ,,**మే 20, ఆంధ్ర ప్రగతి :-**తిరువూరు నగర పంచాయతీ ఛైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా పడింది. కోరం లేకపోవడం అధికారులు ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు ఆర్డీవో కే.మాధురి ప్రకటించారు. సమావేశానికి మొత్తం 11 మంది కోరం ఉండాల్సి ఉండగా.. కేవలం ఎనిమిది మంది సభ్యులు హాజరయ్యారు. దీంతో ఎన్నికను వాయిదా వేశారు. ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు తదుపరి ఛైర్మన్ ఎన్నిక జరుగుతుందని ఆర్డీవో వెల్లడించారు. మంగళవారంఉదయం ఎనిమిది మంది కౌన్సిలర్లు, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్.. తిరువూరు నగర పంచయతీ కార్యాలయానికి చేరుకున్నారు. అయితే సమావేశానికి మొత్తం 11 మంది కోరం ఉంటే సభ నిర్వహణ జరుగుతుంది. కానీ కేవలం ఎనిమిది మంది సభ్యులు మాత్రమే హాజరుకావడంతో ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు- ఆర్డీవో ప్రకటించారు. నగర పంచాయతీ ఎన్నికల కోసం పోలీసులు కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు- చేశారు. తిరువూరు పట్టణంలో గత రెండు రోజులుగా ఈ ఎన్నిక ఉత్కంఠకు దారి తీసింది. ఈ ఎన్నికను ఇటు టీడీపీ, అటు వైసీపీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తును ఏర్పాటు- చేశారు. ఎన్నిక జరిగే ప్రాంగణానికి ఎవరినీ అనుమతించలేదు. కేవలం సభ్యులను మాత్రమే అనుమతించారు. సోమవారం వైసీపీకి చెందిన ముఖ్య నేతలు ఎన్నిక జరిగే ప్రాంతానికి వచ్చి హడావుడి చేసిన విషయం తెలిసిందే. వారంతా కూడా అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నించారు. అయితే అధికారులు వారికి తొలగ్గకుండా నిబంధన ప్రకారం ముందుకు వెళ్లారు. పలువురు సభ్యులను రానీయకుండా వైసీపీ అడ్డుకుంటోందని... వారందరిని కూడా వైసీపీకి చెందిన కీలక నేతలు ఎక్కడో తీసుకెళ్లి దాచిపెట్టారని టీడీపీ సభ్యులు చెబుతున్నారు. కాగా.. తిరువూరు నగర పంచాయతీ 13వ వార్డు కౌన్సిలర్ ఇనపనూరి చిన్నారిని ఐదు రోజులు క్రితం తిరువూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ నల్లగట్ల స్వామిదాస్ కారులో తీసుకుని వెళ్ళారని చిన్నారి తండ్రి, కొడుకు ఆందోళనకు దిగారు. తమ కూతురిని అప్పచెప్పాలని టీ-డీపీ నాయకులతో కలిసి నల్లగట్ల స్వామిదాస్ ఇంటికి చేరుకున్నారు. ఈ క్రమంలో స్వామి దాసు ఇంటి ముందు వైసీపీ నాయకులకు, టీ-డీపీ నాయకులకు మధ్య వాగ్వాదం చోటు- చేసుకుంది. వెంటనే రంగ ప్రవేశం చేసిన పోలీసులు.. ఎటు-వంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఇరువర్గాలకు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు.

# భారత మామిడి ఎగుమతులపై ఆంక్షలు

## డాక్యుమెంటేషన్ లోపాలతో తిరస్కరణ -భారీగా నష్టపోనున్న ఎగుమతిదారులు

న్యూఢిల్లీ,,**మే 20, ఆంధ్ర ప్రగతి :-**
భారత మామిడి ఎగుమతులపై అమెరికా వ్యవహరిస్తున్న తీరు కారణంగా భారీగా నష్టాలు కలుగబోతున్నాయి. అమెరికాలోని లాస్ ఏంజిల్స్, శాన్ ఫ్రాన్సిస్కో, అట్లాంటాతో సహా వివిధ విమానాశ్రయాలకు భారత్ నుంచి 15 కంటైనర్లలో మామిడి షిప్‌మెంట్లు వెళ్లాయి. డాక్యుమెంటేషన్ లోపాల పేరుతో అమెరికా అధికారులు ఎగుమతైన ఆ మామిడి పండ్లను తిరస్కరించారు. అమెరికా నిర్ణయం మామిడిపండ్ల ఎగుమతిదారులను తీవ్ర షాక్‌కు గురి చేసింది. ఆ మామిడిపండ్లను తిరిగి భారత్‌కు తీసుకొచ్చినా అది తీవ్ర ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. పాడైపోయే అవకాశం ఎక్కువే. దీంతో ఎటూ పాలుపోని పరిస్థితిలో ఉన్న చాలా మంది ఎగుమతిదారులు మామిడి సరకును అమెరికాలోనే పడేయ్యాలని నిర్ణయించుకున్నారు. ప్రపంచంలోనే మామిడి ఉత్పత్తిలో భారత్ అగ్రస్థానంలో ఉన్నది. అమెరికా.. భారత్‌కు ప్రధాన దిగుమతిదారుగా ఉన్నది. ఇంత పెద్ద మొత్తంలో భారత్ నుంచి ఎగుమతి అయిన మామిడిపండ్లను సరైన డాక్యుమెంటేషన్ లేదనే కారణంతో అమెరికా తిరస్కరించటం చర్చనీయాంశంగా మారింది.



అమెరికా చర్యతో ఐదు లక్షల డాలర్ల అంటే రూ.4.27 కోట్ల నష్టాన్ని ఎగుమతి దారులు అంచనా వేస్తున్నారు. వాస్తవానికి ఈనెల 8, 9 తేదీలలో.. అమెరికాకు ఎగుమతి అయ్యే ఈ మామిడి పండ్లు ముంబయిలో ఇర్రేడియేషన్ ప్రక్రియకు వెళ్లాయి. అమెరికాకు ఎగుమతి కావాలంటే ఈ ప్రక్రియ తప్పనిసరి. మామిడిలో తెగుళ్లు తొలగించటానికి, అవి ఎక్కువ కాలం ఉండటానికి పండ్లను నియంత్రిత ఇర్రేడియేషన్‌కు పంపుతారు. ఈ ప్రక్రియ జరిగినప్పటికీ.. అక్కడి అమెరికా అధికారులు మాత్రం డాక్యుమెంటేషన్‌లో పొరపాట్లను కారణంగా చూపెడుతూ ఎగుమతిని తిరస్కరించారు. ముఖ్యంగా, పీపీక్యూ 203 ఫారంలో తప్పులు దొర్లాయని చెప్పారు. పీపీక్యూ 203 ఫారం సరిగ్గా జారీ చేయని కారణంగా సరకును తిరస్కరించినట్లు అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ తెలిపింది. సరకును వెనక్కి పంపటమో, ధ్వంసం చేయటమో చేయాలని చెప్పింది. వెనక్కి పంపేందుకు అయ్యే ఖర్చును అమెరికా ప్రభుత్వం భరించదని అమెరికా వ్యవసాయ విభాగం స్పష్టం చేసినట్లు వ్యాపారులు తెలిపారు. ముంబయిలోని ఇర్రేడియేషన్ కేంద్రంలో యుఎస్‌డిఎ ప్రతినిధి పర్యవేక్షణలో ఈ ప్రక్రియ జరుగుతుందని వారు అన్నారు. అమెరికాకు మామిడి పండ్ల ఎగుమతికి అవసరమైన పిపిక్యూ203 ఫారమ్‌ను ఆ ప్రతినిధే ధ్రువీకరించాలి. ఇర్రేడియేషన్ కేంద్రంలో జరిగిన పొరపాట్లకు మేము నష్టపోవాల్సిన పరిస్థితి వచ్చిందని ఎగుమతిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇర్రేడియేషన్‌కు సంబంధించిన నిబంధనలు పాటించలేదని అమెరికా అధికారులు చెప్తున్నదానిలో వాస్తవం లేదని ఒక వ్యాపారి తెలిపాడు. ప్రక్రియ పూర్తయ్యాకే పిపిక్యూ203 ఫారమ్ ఇచ్చారనీ, యూఎస్‌డీఏ అధికారి జారీ చేసిన ఆ ఫారమ్ లేకుండా ముంబయి ఎయిర్‌పోర్టులో మామిడి పండ్లను విమానంలోకి ఎక్కించటానికి కూడా అనుమతించరని వివరించాడు.

## జూన్ 1నుంచి రేషన్ షాపుల్లోనే బియ్యం పంపిణీ

### దోర్ డెలివరీకి గుడ్‌బై చెప్పిన ప్రభుత్వం -వృద్ధులకు ఇంటి వద్దకే బియ్యం చేరవేత

### కేబినెట్ నిర్ణయాలను వెల్లడించిన నాదెండ్ల



అమరావతి,,**మే 20, ఆంధ్ర ప్రగతి :-**జూన్ ఒకటో తేదీ నుంచి చౌకధర దకాణాల ద్వారానే రేషన్ సరఫరా చేస్తామని, 66 ఏళ్లు పైబడిన వృద్ధులకు డోర్ డెలివరీ చేస్తాని ఏపీ పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంత్రివర్గ సమావేశం అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్ధసారధితో కలిసి నాదెండ్ల మనోహర్ మీడియాకు వెల్లడించారు.29 వేల చౌక దుకాణాల ద్వారా గతంలో బియ్యం సహా ఇతర సరకుల సరఫరా జరిగేది. గత వైకాపా ప్రభుత్వం ఎండీయూల పేరిట ఈ వ్యవస్థను నాశనం చేసింది. 9,260 మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్‌ల కోసం రూ.1860 కోట్లు వృథా చేశారు. లబ్ధిదారులు తమ ఇబ్బందులను ఎవరికీ చెప్పుకోలేక పోయారు. 30శాతం మందికి రేషన్ అందడం లేదని ఐవీఆర్ఎస్ సర్వేలో తేలింది. రేషన్ సరఫరాకు వాహనాలు వచ్చాక జవాబుదారీ తనం లేదు, సరకులు ఎటు వెళ్తున్నాయో తెలియదు. వందల సంఖ్యలో క్రిమినల్ కేసులు ఈ వాహనాల ఆపరేటర్‌లపై నమోదయ్యాయి. బియ్యం అక్రమ రవాణా కోసం ఓ గ్రీన్ ఛానెల్ ఏర్పాటు- చేసుకున్నారు. 29వేల దుకాణాలకు 9వేల వాహనాలు సరిపోతాయా? దొంగలెక్కలు చూపి బియ్యం దారి మళ్లించారు. ఒక్కో వాహనానికి నెలకు రూ.27వేలు చొప్పున పౌరసరఫరాలశాఖ చెల్లిస్తోంది. చాలా అంశాలు పరిశీలించి వీటిని రద్దు చేయాలని నిర్ణయించాం. చౌక దుకాణాలు ప్రతినెలా 1 నుంచి 15వ తేదీ వరకు అందుబాటు-లో ఉంటాయి. జూన్ 1 నుంచి చౌక దుకాణాల ద్వారా మాత్రమే రేషన్ సరఫరా అవుతుంది. 9,260 వాహనాలు ఉచితంగా ఆయా లబ్దిదారులకు బదలాయించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుందని నాదెండ్ల మనోహర్ వివరించారు.

# వక్ఫ్ చట్టంపై మరోమారు సుప్రీం విచారణ

## ప్రతిపాదిత మూడు అంశాలపైనే విచారణ -సుప్రీంను కోరిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ,,**మే 20, ఆంధ్ర ప్రగతి :-**వక్ఫ్ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై ఏదైనా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తే.. దాన్ని మూడు అంశాలకే పరిమితం చేయాలని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును కోరింది. వక్ఫ్ చట్టంపై దాఖలైన పిటిషన్లపై జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా కేంద్రం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కేంద్రం తరపున వాదనలు వినిపిస్తూ.. గత బెంచ్ లాగానే విచారణను పరిమితం చేయాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్ ధర్మాసనానికి తెలిపారు. కోర్టు మూడు అంశాలను గుర్తించిందని తుషార్ మెహతా తెలిపారు. ఆ మూడు అంశాలపై సమాధానం ఇచ్చామని.. తాజాగా పిటిషనర్లు లిఖితపూర్వక సమర్పణల్లో అనేక ఇతర అంశాలను లేవనెత్తుతున్నారన్నారు. తాము మూడు అంశాలపై అఫిడవిట్ దాఖలు చేశామని తెలిపారు. కేసు విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలనేది కేంద్రం తరఫున విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వ వాదనను పిటిషనర్లు వ్యతిరేకించారు. పిటిషనర్ల తరఫున హాజరైన న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వి సొలిసిటర్ జనరల్ వాదనను వ్యతిరేకించారు. ఇంతకు ముందు ఏప్రిల్ 17న జరిగిన విచారణలో వక్ఫ్ బై-యూజర్‌తో సహా ఏ వక్ఫ్ ఆస్తిని డీ-నోటిఫై చేయబోమని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. అలాగే, వక్ఫ్ బోర్డులలో కొత్త నియామకాలు చేపట్టబోమని



సుప్రీంకోర్టుకు తెలిపింది. ఇదిలా ఉండగా.. మూడు అంశాల విషయానికి వస్తే.. వక్ఫ్ బై యూజర్ లేదంటే.. వక్ఫ్ బై డీడ్ కింద వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తులను తొలగించే అధికారం కాగా.. రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ ముస్లిమేతరులను నియమించడాన్ని ముస్లింలు వ్యతిరేకించడం రెండో అంశం కాగా.. మూడో అంశం నిబంధనకు సంబంధించింది. సర్వే బాధ్యత సర్వే కమిషనర్ నుంచి కలెక్టర్ అధికారం ఇవ్వడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సీజేఐ బీఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మాసితో కూడిన ధర్మాసనం మంగళవారంనాడు విచారణ జరిపింది. ఈ సందర్భంగా సీజేఐ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు ఆమోదించిన చట్టం రాజ్యాంగబద్ధమేననే భావన ఉందని, స్పష్టమైన సందర్భం వెల్లడి కానప్పుడు కోర్టులు జోక్యం చేసుకోకూడదని అన్నారు. మరీ ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కోర్టులు జోక్యం చేసుకోరాదన్నారు. అంతకన్నా తాము చెప్పవలసిన అవసరం లేదని చెప్పారు. వక్ఫ్‌ను స్వాధీనం చేసుకోవడం ఈ చట్టం ఉద్దేశమని పిటిషనర్ల తరఫు లాయర్ కపిల్ సిబాల్ అన్నప్పుడు సీజేఐ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.వక్ఫ్ చట్టంపై గత విచారణ సందర్భంగా, మూడు అంశాలపై మధ్యంతర ఆదేశాలు జారీ చేయడానికి వాదనలు వింటామని ధర్మాసనం పేర్కొంది. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించమని, ఈ మూడు అంశాలపై వెంటనే ఎలాంటి చర్యలు తీసుకోమని సుప్రీంకోర్టుకు గత విచారణలో కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. కాగా, మంగళవారంనాడు విచార సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, వక్ఫ్ చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి విచారణను మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు. కోర్టు గుర్తించిన మూడు అంశాలకు తాము సమాధాం దాఖలు చేశామన్నారు. అయితే ఇప్పుడు పిటిషనర్ల లిఖిత పూర్వక సమాధానాలు ఇతర అంశాలను ప్రస్తావించాయని, విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు.ఈ కేసును విచారించి, మధ్యంతర ఉపశమనం ఎక్కడ ఇవ్వచ్చో పరిశీలిస్తామని గత సీజేఐ సంజీవ్ ఖాన్నా చెప్పారని, అందువల్ల కేవలం మూడు అంశాలకే తాము పరిమితమవుతామని చెప్పలేమని అన్నారు. వక్ఫ్ భూములను లాక్కోవడానికే చట్టం తెచ్చారని సిబాల్ వాదించారు. ఎలాంటి ప్రక్రియ లేకుండా వక్ఫ్ ఆస్తులను లాక్కోవడమే చట్టం ఉద్దేశమన్నారు.

# దిగ్వేష్ రాఠీకి జరిమానా.. నిషేధం!



ఇకానా క్రికెట్ స్టేడియంలో జరిగిన 2025 61వ మ్యాచ్‌లో అభిషేక్ శర్మ, దిగ్వేశ్ సింగ్ రాఠీ మధ్య వివాదం నెలకొంది. ఇద్దరు ఆటగాళ్లు నోటికి పని చెప్పారు. అంపైర్లు, జట్ల తోటి ఆటగాళ్ళు వారిని ఆపకపోతే పరిస్థితి ఇంకా దిగజారేది. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్ దిగ్వేశ్ సింగ్ 8వ ఓవర్ మూడవ బంతికి సన్‌రైజర్స్ ఓపెనర్ అభిషేక్ శర్మను ఔట్ చేశాడు. తర్వాత తన నోట్‌బుక్ సెలబ్రేషన్ చేయడంతో గొడవ మొదలైంది. పేపర్లో రాసిపెట్టాను, ఇక నువ్వు వెళ్లిపో అన్నట్లు బౌలర్ దిగ్వేష్ చేసిన చర్యతో అభిషేక్ శర్మకు కోపం వచ్చింది. దాంతో ఇరువురి మధ్య హీటింగ్ వాగ్వాదం జరిగింది. అయితే ఇద్దరు ఆటగాళ్లు ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించడంతో బీసీసీఐ చర్యలు చేపట్టింది. దిగ్వేశ్‌కు ఇంతకు ముందు ఎవరికీ ఇవ్వని విధంగా శిక్ష విధించి షాకిచ్చింది. లక్నోలోని అటల్ బిహారీ వాజ్‌పేయి ఇకానా క్రికెట్ స్టేడియంలో సోమవారం సన్‌రైజర్స్ హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్ దిగ్వేశ్ సింగ్ నియమావళిని ఉల్లంఘించాడు. అందుకుగానూ అతడి మ్యాచ్ ఫీజులో 50 శాతం జరిమానా విధించాం" అని తెలిపింది. ఓ మ్యాచ్ సైతం నిషేధం విధించింది. 2025లో 2.5వ చాప్టర్ కింద బౌలర్ దిగ్వేశ్ రాఠీ చేసిన మూడవ లెవెల్ 1 నేరం. అతను 2 డెమెరిట్ పాయింట్లు కోల్పోయాడు. ఇంతకు ముందు 3 డెమెరిట్ పాయింట్లు కోల్పోయాడు. 01 ఏప్రిల్, 2025న పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఒక డిమెరిట్ పాయింట్, 04 ఏప్రిల్, 2025న ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 2 డిమెరిట్ పాయింట్లు అతడి ఖాతాలో ఉన్నాయి. ఒకే సీజన్‌లో స్పిన్నర్ దిగ్వేశ్ రాఠీ ఖాతాలో 5 డిమెరిట్ పాయింట్లు ఉన్నాయి. దాంతో లక్నో స్పిన్నర్ దిగ్వేశ్‌పై ఒక మ్యాచ్ నిషేధం విధించారు. దిగ్వేశ్ రాఠీ లక్నో సూపర్ జెయింట్స్ అడనున్న నెక్ట్స్ మ్యాచ్‌లో అందుబాటులో ఉండడు. %వూా+% తరువాతి మ్యాచ్ మే 22, 2025న అహ్మదాబాద్‌లో గుజరాత్ టైటాన్స్‌తో ఆడనుంది. ఓ మ్యాచ్ నిషేధం కారణంగా దిగ్వేష్ ఆ మ్యాచ్ ఆడటం కుదరదు. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓపెనర్ అభిషేక్ శర్మపై కూడా చర్యలు తీసుకున్నారు. %ళూా% నియమావళిని ఉల్లంఘించినందుకు అభిషేక్‌కు మ్యాచ్ ఫీజులో 25 శాతం జరిమానా విధించారు. ఈ సీజన్‌లో 2.6వ చాప్టర్ కింద ఇది అభిషేక్ శర్మకు మొదటి లెవెల్ 1 తప్పిదం. దాంతో అతడి ఖాతాలో ఒక డిమెరిట్ పాయింట్ పడింది. లక్నోతో జరిగిన మ్యాచులో సన్‌రైజర్స్ ఘన విజయం సాధించింది. మరోవైపు %వా=ం% విజయంతో లక్నో ప్లే ఆఫ్ అవకాశాలకు గండి కొట్టింది. దాంతో తాను ఇంటిదారి పడుతూ, అటు పంత్ సారథ్యంలోని లక్నోను సైతం లీగ్ స్టేజీకే పరిమితం చేసింది.



# ఆందోళనలో ఆర్‌సీబీ ఫ్యాన్స్!

ఐపీఎల్ 2025 సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) ప్లే ఆఫ్స్ చేరింది. 12 మ్యాచ్‌ల్లో 8 విజయాలు, ఒక మ్యాచ్ రద్దవ్వడంతో 17 పాయింట్స్‌తో టేబుల్‌లో రెండో స్థానంలో కొనసాగుతోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్, లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగే తదుపరి మ్యాచ్‌ల్లో విజయం సాధిస్తే.. పాయింట్స్ టేబుల్‌లో టాప్-2లో నిలవనుంది. అయితే ఆదివారం(మే18) గుజరాత్ టైటాన్స్ చేతిలో ఢిల్లీ క్యాపిటల్స్ ఓడిపోవడంతో ఆర్‌సీబీ ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు అయ్యింది. ఇప్పుడు ఈ మే18 ఆ జట్టు అభిమానులను కలవరపెడుతుంది. గతేడాది కూడా ఆర్‌సీబీ మే18నే చెన్నై సూపర్ కింగ్స్‌పై విజయం సాధించి ప్లే ఆఫ్స్ చేరింది. కోహ్లీ జెర్సీ నెంబర్ అయిన 18న ఆర్‌సీబీ క్వాలిఫై అయ్యిందని, టైటిల్ పక్కా అని ఫ్యాన్స్ కామెంట్ చేశారు. కానీ ఆ సీజన్‌లో ఆర్‌సీబీ ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఈ సారి కూడా అలానే అవుతుందా? అని ఫ్యాన్స్ ఆందోళనపడుతున్నారు. ప్లే ఆఫ్స్ చేరిన సంతోషం కంటే.. గతేడాది ఫలితం రిపీట్ అవుతుందా? అనే భయం వెంటాడుతోందని ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.ఆర్‌సీబీ తమ తదుపరి రెండు మ్యాచ్‌ల్లో గెలవకపోతే.. ఎలిమినేటర్ మ్యాచ్ ఆడాల్సి ఉంటుంది. ఐపీఎల్ ప్లే ఆఫ్స్ రూల్ ప్రకారం టాప్-2లో నిలిచిన జట్లు క్వాలిఫయర్-1 ఆడుతాయి. మూడు, నాలుగు స్థానాల్లో నిలిచిన జట్లు ఎలిమినేటర్ ఆడుతాయి. ఎలిమినేటర్‌లో గెలిచిన జట్టు.. క్వాలిఫయర్-1లో ఓడిన జట్టుతో క్వాలిఫయర్-2 ఆడుతోంది. క్వాలిఫయర్-1లో గెలిచిన జట్టు.. క్వాలిఫయర్-2లో గెలిచిన జట్టు మధ్య ఫైనల్ జరుగుతుంది. ఈ క్రమంలోనే టాప్-2లో నిలిచేందుకు జట్లు ప్రాధాన్యత ఇస్తాయి. క్వాలిఫయర్-1లో ఓడినా.. క్వాలిఫయర్-2 రూపంలో మరో అవకాశం ఉంటుంది.ఆర్‌సీబీ ప్రధాన బౌలర్లు అయిన జోష్ హజెల్ వుడ్, లుంగి ఎంగిడి అందుబాటులో లేకపోవడం ఆ జట్టుకు నష్టం చేయనుంది. లుంగి ఎంగిడి స్థానాన్ని జింబాబ్వే ఫాస్ట్ బౌలర్ బ్లెస్సింగ్ ముజర్బానీతో ఆర్‌సీబీ భర్తీ చేసింది. బ్లెస్సింగ్ ముజర్బానీ ఇప్పటివరకు మొత్తం 70 టీ20 మ్యాచ్‌లు ఆడి 7.02 ఎకానమీతో 78 వికెట్లు పడగొట్టాడు.

# రాజస్థాన్‌కు ఓదార్పు విజయం

## చెలరేగిన వైభవ్.. 6 వికెట్ల తేడాతో ఓడిన చెన్నై



న్యూఢిల్లీ: అన్ని విభాగాల్లోనూ రాణించిన రాజస్థాన్ రాయల్స్ ఐపీఎల్ సీజన్‌ను విజయంతో ముగించింది. ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ (33 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్సర్లతో 57) మెరుపు ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. దీంతో మంగళవారం చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్‌ఆర్ 6 వికెట్ల తేడాతో నెగ్గింది. ఈ రెండు జట్లు ఇదివరకే ప్లేఆఫ్స్ రేసు నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. అటు సీఎసకేకిది పదో ఓటమి కావడం గమనార్హం. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన చెన్నై 20 ఓవర్లలో 8 వికెట్లకు 187 పరుగులు చేసింది. ఆయుష్ మాత్రే (43), బ్రెవిస్ (42) దూబే (39) రాణించారు. మధ్వల్, యుధ్‌వీర్‌లకు మూడేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో రాజస్థాన్ 17.1 ఓవర్లలో 4 వికెట్లకు 188 పరుగులు చేసి నెగ్గింది. శాంసన్ (41), జైస్వాల్ (36), జురెల్ (31 నాటౌట్) ఆకట్టుకున్నారు. అశ్విన్‌కు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఆకాశ్ మధ్వల్ నిలిచాడు.

%టాపార్డర్ అదుర్స్: ఓ మాదిరి ఛేదనలో ఓపెనర్ జైస్వాల్ ఆరంభంలో మెరుపులు మెరిపించగా.. ఆ తర్వాత మరో ఓపెనర్ వైభవ్ జోరు చూపాడు. కెప్టెన్ శాంసన్ తన సహజశైలిలో ఆడాడు. దీంతో ఆర్‌ఆర్ సునాయాసంగా ఛేదనను ముగించింది. జైస్వాల్‌ను పేసర్ అన్షుల్ బౌల్డ్ చేసినా పవర్‌ప్లేలో రాజస్థాన్ 56/1తో నిలిచింది. ఇక వైభవ్ బ్యాట్‌కు పనిచెప్పడంతో 27 బంతుల్లోనే అతని ఫిఫ్టీ పూర్తయింది. ఈ సమయంలో శాంసన్‌తో పాటు వైభవ్‌ను 14వ ఓవర్‌లో అశ్విన్ అవుట్ చేయగా, పరాగ్ (3)ను నూర్ వెనక్కి పం పాడు. దీంతో మ్యాచ్‌లో కాస్త ఉత్కంఠ నెలకొంది. అయితే జురెల్ భారీ షాట్లతో చెలరేగి 17 బంతులుండగానే మ్యాచ్‌ను ముగించాడు.



మాత్రే, బ్రెవిస్ మెరుపులు: టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన చెన్నై తొలి ఎనిమిది ఓవర్లలోనే ఐదు వికెట్లను కోల్పోయింది. అయితే ఓపెనర్ ఆయుష్ మాత్రేతో పాటు మిడిల్ ఆర్డర్‌లో బ్రెవిస్ విజృంభించాడు. కానీ డెత్ ఓవర్లలో తడబాటుతో స్కోరు 200 సమీపంలోనే నిలిచింది. రెండో ఓవర్‌లోనే ఓపెనర్ కాన్వే (10), హిట్టర్ ఉర్విల్ (0)లను పేసర్ యుధ్‌వీర్ పెవిలియన్‌కు చేర్చాడు. ఆ తర్వాత మాత్రే రాజస్థాన్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. మఫాక చక్కటి క్యాచ్‌తో అతడి దూకుడుకు పేసర్ తుషార్ తెరదించాడు. అప్పటికి మూడో వికెట్‌కు అశ్విన్ (13)తో కలిసి 56 పరుగులు జత చేయగా, పవర్‌ప్లేలో జట్టు 68/3 స్కోరుతో నిలిచింది. అనంతరం వరుస ఓవర్లలో అశ్విన్, జడేజా (1) వికెట్లను కోల్పోవడంతో సీఎసకే తడబడినట్టు కనిపించింది. కానీ బ్రెవిస్ స్వేచ్ఛగా బ్యాట్ ఝుళిపించాడు. పదో ఓవర్‌లో అతడి 4,6తో స్కోరు కూడా వంద దాటింది. యుధ్‌వీర్ ఓవర్‌లోనూ సిక్సర్‌తో చక్కటి జోరు మీదున్న అతడిని పేసర్ మధ్వల్ బౌల్డ్ చేశాడు. దీంతో ఆరో వికెట్‌కు దూబేతో కలిసి జత చేసిన 59 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. అయితే ధోనీ (16) 14వ ఓవర్‌లోనే అడుగుపెట్టినా, క్రీజులో అప్పటికే దూబే ఉన్నప్పటికీ పరుగుల్లో వేగం కనిపించలేదు. చివరి మూడు ఓవర్లలో పేసర్లు తుషార్, మధ్వల్ అద్భుత బౌలింగ్ కారణంగా 17 పరుగులే వచ్చాయి. దీనికి తోడు ఆఖరి ఓవర్‌లో దూబే, ధోనీ వికెట్లను కూడా కోల్పోవడంతో స్కోరు 190లోపే ఆగింది.

# చరిత్ర సృష్టించిన యూఏఈ

## తొలి టీ20లో బంగ్లాదేశ్ పై విజయం



మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం బంగ్లాదేశ్ యూఏఈలో పర్యటిస్తోంది. తొలి టీ20లో బంగ్లాదేశ్ 27 పరుగుల తేడాతో గెలిచింది. కానీ రెండో టీ20లో ఆతిథ్య జట్టు యూఏఈ అద్భుతంగా పునరాగమనం చేసి చరిత్ర సృష్టించింది. వారు బంగ్లాదేశ్‌ను 2 వికెట్ల తేడాతో ఓడించి అత్యధిక స్కోరు సాధించారు. బంగ్లాదేశ్‌పై టీ20లో యూఏఈకి ఇది తొలి విజయం అని తెలిసిందే. ఇది మాత్రమే కాకుండా యూఏఈ 206 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించింది. టీ20ల్లో యూఏఈకి ఇదే అతిపెద్ద పరుగుల వేట. యూఏఈ ఇంతకు ముందు ఎప్పుడూ ఇలా చేయలేదు.బంగ్లాదేశ్‌తో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచిన యూఏఈ కెప్టెన్ మహ్మద్ వసీం ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. అటువంటి పరిస్థితిలో మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 205 పరుగులు చేసింది. బంగ్లాదేశ్ తరఫున తంజిద్ హసన్ అత్యధికంగా 59 పరుగులు చేశాడు. యూఏఈ తరఫున మహ్మద్ జవాదుల్లా అత్యధికంగా 3 వికెట్లు పడగొట్టాడు.206 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే ఈ మ్యాచ్‌లో యూఏఈ ఓపెనర్ మహ్మద్ వసీం తన జట్టు తరఫున కెప్టెన్సీ ఇన్నింగ్స్ ఆడాడు. మహ్మద్ వసీం 42 బంతులు ఎదుర్కొని 82 పరుగులు చేశాడు. 195.24 స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. వసీం తన ఇన్నింగ్స్‌లో 9 ఫోర్లు, 5 సిక్సర్లు కొట్టాడు. జోహెబ్ ఖాన్ కూడా 38 పరుగులు చేసి తన కెప్టెన్‌కు మద్దతు ఇచ్చాడు.చివరి ఓవర్లో యూఏఈ విజయానికి 12 పరుగులు అవసరం కాగా.. ఈ లక్ష్యాన్ని యూఏఈ కేవలం 19.5 ఓవర్లలోనే చేరుకుంది. యూఏఈ ఒక బంతి మిగిలి ఉండగానే మ్యాచ్ గెలిచింది. మ్యాచ్ గెలిచిన తర్వాత యూఏఈ ఆటగాళ్లు సంబరాలు చేసుకుంటున్నారు. బంగ్లాదేశ్ తరఫున షోరిఫుల్ ఇస్లాం, నహిద్ రాణా, రిషాద్ హుస్సేన్ తలో రెండు వికెట్లు పడగొట్టారు. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో చివరి,నిర్ణయాత్మక మ్యాచ్ మే 21న షార్జాలో జరగనుంది.

# మెయిన్ డ్రాకు శ్రీకాంత్

## మలేసియా మాస్టర్స్ టోర్నీ



కౌలాలంపూర్: కిడాంబి శ్రీకాంత్ మలేషియా మాస్టర్స్ సూపర్ 500 టోర్నమెంట్ మెయిన్ డ్రాకి అర్హత సాధించాడు. మంగళవారం జరిగిన సింగిల్స్ క్వాలిఫయర్స్ రెండో మ్యాచ్‌లో శ్రీకాంత్ 9-21, 21-12, 21-6తో హువాంగ్ యు కై (చైనీస్ తైపీ)పై గెలిచాడు. తరుణ్ మన్నేపల్లి 13-21, 21-23తో పనిట్చాఫోన్ (థాయ్‌లాండ్) చేతిలో ఓడాడు. ప్రధాన పోటీల మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో ప్రేరణ-మృణమయి జోడీ 21-19, 19-21, 21-13తో భారత్‌కే చెందిన వైష్ణవి-అలీషా జంటపై గెలిచి రెండో రౌండ్‌లోకి ప్రవేశించగా, రష్మీ-సానియా ద్వయం, సిమ్రాన్-కవిప్రియ జంట ఓటమి పాలయ్యారు. పురుషుల డబుల్స్‌లో పృథ్వీ కృష్ణమూర్తి రాయ్-ప్రతీక్ ద్వయం, హరిహరన్-రుబాన్ జోడీ ఇంటిముఖం పట్టారు.

# తప్పుడు వార్తలను ఎలా ప్రచారం చేస్తున్నారు

## వైరల్ ఫొటోపై ప్రీతి జింటా ఆగ్రహం



వైభవ్ సూర్య వంశీ.. ప్రస్తుతం భారత క్రికెట్‌లో ఈ 14 ఏళ్ల యంగ్ క్రికెటర్ పేరు బాగా వినిపిస్తోంది. ఈ ప్లేయర్ దూకుడు చూస్తుంటే త్వరలోనే భారత జట్టులోకి రావచ్చునని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అయితే ఇంతలోనే వైభవ్ గురించి ఒక తప్పుడు వార్త సోషల్ మీడియాలో వైరలవుతోంది. ఇదే విషయంలో బాలీవుడ్ నటి, పంజాబ్ కింగ్స్ కో ఓనర్ ప్రీతి జింటా పేరు కూడా ప్రముఖంగా వినిపిస్తోంది. రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ తర్వాత, వైభవ్ సూర్యవంశీ ఫోటో ఒకటి సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. ఈ ఫొటోల్లో వైభవ్ ను ప్రీతి జింటా హగ్ చేసుకున్నట్లు చూపించారు. దీంతో కొందరు నెటిజన్లు ప్రీతి జింటాపై విమర్శల వర్షం కురిపించారు. సోషల్ మీడియా వేదికగా ట్రోల్స్ చేశారు. అంతేకాకుండా 14 ఏళ్ల ఆటగాడికి అలా హగ్ ఇవ్వడం ఏంటని కొన్ని వెబ్ సైట్లు కూడా నెగెటివ్ కథనాలు ప్రచరించాయి. తాజాగా ఇదే విషయంపై ప్రీతి జింటా స్పందించారు. ఈ ఫోటోలు పూర్తిగా ఫేక్ అని, వార్తా ఛానెళ్లు కూడా ఇలాంటి తప్పుడు చిత్రాలను ప్రసారం చేయడమేంటని ఆమె ఆగ్రహం వ్యక్తం చేసింది.'ఇది మార్ఫింగ్ చేసిన ఫోటో. తప్పుడు వార్తలను ఎలా ప్రచారం చేస్తున్నారు. ఆఖరి న్యూస్ ఛానెల్స్ కూడా మార్ఫింగ్ చేసిన చిత్రాలను ఉపయోగించి వాటిని వార్తలుగా చూపిస్తున్నాయి. వీటిని చూసి నేను ఆశ్చర్యపోయాను' అని ఎక్స్ (ట్విట్టర్) లో రాసుకొచ్చింది ప్రీతి జింటా. దీంతో ఈ వైరల్ ఫొటోపై ప్రీతి జింటా స్వయంగా స్పందించింది.నిజం చెప్పాలంటే మే 17న రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్ తర్వాత పంజాబ్ కింగ్స్ యజమాని ప్రీతి జింటా వైభవ్ సూర్యవంశీని కలిసింది. అక్కడ వారిద్దరూ జస్ట్ కరచాలనం చేసుకుని మాట్లాడుకున్నారంతే. అంతే కానీ ప్రీతి జింటా వైభవ్‌ను హగ్ చేసుకోలేదు. కానీ కొందరు నెటిజన్లు వారిపై మార్ఫింగ ఫొటోలు క్రియేట్ చేసి నెట్టింట వైరల్ చేశారు.



# అందాల సీతాకోక చిలుక

హీరోలతో పోల్చితే హీరోయిన్స్ కెరీర్ స్పాన్ తక్కువగా ఉంటుంది. ఆరు పదుల వయసులోనూ హీరోలు మూడు పదుల వయసు పాత్రల్లో నటిస్తూ ఉంటారు. అయితే హీరోయిన్స్ మాత్రం అలా కాదు. వారి వయసు పెరుగుతున్నా కొద్ది ఆఫర్లు తగ్గుతూ ఉంటాయి. సాధారణంగా హీరోయిన్స్ పది నుంచి పదిహేను ఏళ్ళు ఇండస్ట్రీలో కొనసాగగలరు. అంతకు మించి ఎక్కువ కాలం హీరోయిన్స్ ఇండస్ట్రీలో ఉన్నారు అంటే వారు ఖచ్చితంగా అరుదైన వారు. అలాంటి అరుదైన హీరోయిన్స్ సౌత్ ఇండియాలో కొద్ది మంది మాత్రమే ఉంటారు. వారిలో స్టార్ హీరోయిన్ త్రిష ఒకరు అనడంలో సందేహం లేదు. ఇండస్ట్రీలో ఆమె అడుగు పెట్టి పాతిక ఏళ్లు అవుతోంది. %ూశ్రీంశీ =ఝుం% – బుల్లి రాజుని చిరంజీవి బుక్ చేసారా? త్రిష 1999లో జోడీ సినిమాలో నటించడం ద్వారా ఇండస్ట్రీకి పరిచయం అయింది. ఆ సినిమా పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టకున్నా, హీరోయిన్‌గా తమిళ సినిమా ఇండస్ట్రీలో ఆఫర్లు దక్కించుకుంది. ఎంట్రీ ఇచ్చిన ఆరంభంలోనే ఏడాదిలో అర డజను సినిమాలు చేయడంతో ఒక్కసారిగా సౌత్ ఇండియన్ సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. తక్కువ సమయంలో ఎక్కువ సినిమాలు చేయడం ద్వారా టాప్ స్టార్ హీరోయిన్‌గా నిలిచింది. తెలుగు సినిమా ఇండస్ట్రీలో త్రిష ప్రస్థానం గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈమె టాలీవుడ్‌లోని దాదాపు అందరు స్టార్ హీరోలకు జోడీగా నటించిన విషయం తెల్సిందే. రెండు జనరేషన్స్ హీరోలతో నటించింది. %ూశ్రీంశీ =ఝుం% – ప్రతి పునర్జన్మలోనూ నువ్వే భర్తగా రావాలి ప్రస్తుతం ఈమె కమల్ హాసన్‌తో కలిసి నటించిన థగ్ లైఫ్ సినిమా ప్రమోషన్‌లో పాల్గొంటుంది. ఆ సమయంలోనే ఇలా సీతాకోక చిలుకల డిజైన్‌తో మంచి ఔట్ ఫిట్ ధరించింది. ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచ్చి పాతిక ఏళ్లు అవుతున్న నేపథ్యంలో త్రిష వయసు ఏంటో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయినా కూడా ఇంకా రెండు పదుల వయసులో ఉన్నట్లుగానే ఈ ఔట్ ఫిట్‌లో చాలా అందంగా, కలర్ ఫుల్ సీతాకోక చిలు మాదిరిగా ఉంది అంటూ నెటిజన్స్ నుంచి కామెంట్స్ దక్కించుకుంది. అందమైన సీతాకోక చిలుక మరిన్ని సంవత్సరాలు సినిమా ఇండస్ట్రీలో వెలుగు వెలగాలని అభిమానులతో పాటు, ఇండస్ట్రీ వర్గాల వారు అంతా కూడా కోరుకుంటున్నారు.



# కీరవాణి మ్యాజిక్.. పవన్ ఫిదా!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న హరిహర వీరమల్లు సినిమాపై మళ్లీ అంచనాలు పెరుగుతున్నాయి. ఇటీవల షూటింగ్ పూర్తి చేసిన పవన్ మేకర్స్ తో మరింత క్లోజ్ గా సినిమా అవుట్ ఫుట్ పై చర్చలు జరపడం విశేషం. ఇక నెక్ట్స్ కొత్త సాంగ్ 'సలసల మరిగే నీలోని రక్తమే%ౌ%' మే 21న రిలీజ్ కానుంది. ఈ గీతాన్ని ఆస్కార్ విజేత, సంగీత దిగ్గజం ఎంఎం కీరవాణి స్వరపరిచి, సాహిత్యం అందించారు. "మనలోని పౌరుషం, వీరత్వం ఎన్నటికీ చల్లబడకూడదు" అనే భావనతో ప్రేక్షకుల్లో ఉత్సాహాన్ని రగిల్చేలా ఈ పాట రూపొందింది. కీరవాణి చరణాకోలతో వీరత్వాన్ని తట్టిలేపే ఈ గీతం, నేటి పరిస్థితుల్లో మనలో చేవ జారకూడదనే సందేశాన్ని ఇస్తుందని పవన్ కళ్యాణ్ అన్నారు. హరిహర వీరమల్లు సినిమాకు కీరవాణి అందించిన సంగీతం, నేపథ్య సంగీతం కథలోని భావోద్వేగాలను శిఖర స్థాయికి తీసుకెళ్తాయని పవన్ కొనియాడారు. కీరవాణి గారు ఈ సినిమాకు నిజంగా ప్రాణం పోశారు. ఆయన తపన, అంకిత భావంతో స్వరాలు అందించడం చూశాను. 'మొదటిసారి మీతో చేస్తున్నాను, అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తారు కదా, అందుకు తగ్గట్లు ఉండాలి' అని ఆయన చెప్పడం ఆయనలోని నిబద్ధతను చూపిస్తుంది" అని పవన్ అన్నారు.కీరవాణి తన సంగీత ప్రస్థానంలో అనేక మైలురాళ్లను అందుకున్నారు. చక్రవర్తి వద్ద శిష్యరికం నుంచి వేటూరి, సిరివెన్నెల లాంటి గొప్ప రచయితలతో అనుబంధం వరకు ఆయన ప్రయాణం అద్భుతం. తెలుగు కథలను ఇష్టపడే కీరవాణి, 32 కథల సంకలనాన్ని సిద్ధం చేసుకున్నారు, అందులో ఆయన రాసిన రెండు కథలు కూడా ఉన్నాయి. ఈ సంకలనం ఆయన సాహిత్య ప్రేమను, సృజనాత్మకతను చూపిస్తుంది.కీరవాణి సంగీత దర్శకుడిగా మాత్రమే కాక, చక్కటి సాహిత్య రచయితగా కూడా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన పదాలు రచయితలకు మార్గదర్శకంగా నిలుస్తాయని పవన్ అన్నారు. "తెరపై రెండున్నర గంటల సినిమా కనిపిస్తుంది, కానీ కీరవాణి గారు నెలల తరబడి తపనపడి స్వరాలు అందిస్తారు. తెలుగు పాటను ఆస్కార్ వేదికపైకి తీసుకెళ్లిన ఆయన, వీరమల్లు తో మరోసారి అదరగొట్టనున్నారు" అని పవన్ కొనియాడారు.హరిహర వీరమల్లు జూన్ 12, విడుదల కానుంది. కీరవాణి సంగీతం, పవన్ కళ్యాణ్ యాక్షన్‌తో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రచ్చ చేయనుందని అభిమానులు ఆశిస్తున్నారు. ఇక 'సలసల మరిగే నీలోని రక్తమే%ౌ%' సాంగ్ ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి. ఈ సినిమాను క్రిష్ దర్శకత్వంలో మొదలు పెట్టగా జ్యోతిక్రిష్ణ ఫినిషింగ్ టచ్ ఇచ్చారు.



# కథ డిమాండ్.. హీరోయిన్‌కి రియల్ గాయం!

ఒకప్పుడు హీరోయిన్స్ చాలా సుకుమారంగా ఉండేవారు... అప్పట్లో హీరోయిన్స్ పెద్దగా వర్కౌట్స్ చేయడం, యాక్షన్ సీన్స్ చేయడం వంటివి ఉండేవి కాదు. కానీ ఇప్పుడు పరిస్థితులు వేరు. పోటీ ప్రపంచంలో నెగ్గుకు రావాలి అంటే కచ్చితంగా గట్టిగా కష్టపడాల్సిందే. స్టార్ హీరోయిన్స్ అయినా సరే కచ్చితంగా ఏదో ఒక సమయంలో యాక్షన్ సీన్స్ కోసం కష్టపడాల్సిందే. అందంగా నాజూకుగా కనిపించడం కోసం ప్రతి రోజూ గంటల తరబడి వర్కౌట్లు చేయాలి, నోరు కట్టుకుని జాగ్రత్తగా ఉండాలి. అలా ఉంటేనే ఇండస్ట్రీలో నెగ్గుకు వచ్చే అవకాశం ఉంటుంది. కథ డిమాండ్ చేస్తే రియల్ స్టంట్స్ చేయాలి, కొన్ని సార్లు గాయాలను సైతం లక్ష్యపెట్టకుండా కష్టపడాలి.సాధారణంగా యాక్షన్ సీన్స్ షూటింగ్ సమయంలో హీరో గాయ పడ్డాడు అనే వార్తలు ఎక్కువగా వింటూ ఉంటాం. కానీ ఈ మధ్య కాలంలో హీరోయిన్స్ గాయ పడటం, వారు యాక్షన్ సన్నివేశాల కోసం భారీ జంప్‌లు చేయడం, రిస్కీ షాట్స్ చేయడం కూడా జరుగుతూ ఉంటుంది. ముఖ్యంగా ఈతరం హీరోయిన్స్ యాక్షన్ సీన్స్‌ను హీరోలకు ఏమాత్రం తగ్గకుండా చేస్తూ ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేస్తున్నారు. అంత ఈజీగా యాక్షన్ సీన్స్ చేస్తున్నారు అంటే కచ్చితంగా వారు మొదటి నుంచి వర్కౌట్స్ చేస్తూ ఉన్నారని అర్థం. కథ డిమాండ్ మేరకు యాక్షన్ సీన్స్ చేస్తూ గాయ పడ్డ హీరోయిన్స్ జాబితాలో మరో సుకుమారి హీరోయిన్ రాశి ఖన్నా చేరింది.అందంగా, ముద్దుగా ఉండే రాశి ఖన్నా గతంలోనూ కొన్ని సినిమాల్లో యాక్షన్ సన్నివేశాల్లో కనిపించి మెప్పించింది. ఒక సినిమాలో ఏకంగా పోలీస్ ఆఫీసర్‌గా కనిపించడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించడం మాత్రమే కాకుండా, ఒక ఫైట్ సీన్ చేయడం ద్వారా అందరూ నోరు వెళ్లబెట్టే విధంగా చేసింది. రాశి ఖన్నా ప్రస్తుతం ఫర్జి 2 సినిమాలో నటిస్తుంది. ఆ సినిమా షూటింగ్ సమయంలో రాశి ఖన్నా ఒక యాక్షన్ సీన్ షూట్ చేస్తుండగా అనూహ్యంగా గాయం అయిందట. అనుకోకుండా జరిగిన ప్రమాదంలో రాశి ఖన్నా చేతికి గాయం అయింది. అందుకు సంబంధించిన ఫోటోలను ఇన్ స్టాగ్రామ్‌లో షేర్ చేసి కథ డిమాండ్ చేస్తే ఇలా గాయాల పాలు కావాల్సిందే అంటూ కామెంట్ పెట్టింది.హీరోయిన్ రాశి ఖన్నా చేతికి, మొహంపై అయిన గాయాల ఫోటోలు షేర్ చేయడంతో అభిమానులు షాక్ అయ్యారు. ముద్దుగుమ్మ రాశి ఖన్నా సినిమా కోసం ఎంతగా కష్టపడుతుందో అంటూ కొందరు నెటిజన్స్ ప్రశంసిస్తూ కామెంట్ చేశారు. మొత్తానికి రాశి ఖన్నా తన గాయాలను సోషల్ మీడియా ద్వారా షేర్ చేయడంతో అందరి అటెన్షన్‌ను దక్కించుకుంది. అంతే కాకుండా ఒక సినిమా కోసం తాను ఎంతగా కష్టపడేది చెప్పకనే చెప్పింది. ముందు ముందు రాశి ఖన్నా నుంచి మరిన్ని యాక్షన్ సినిమాలను, యాక్షన్ సీన్స్‌ను ఆశించవచ్చు అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రాశి ఖన్నా ఈ మధ్య కాలంలో టాలీవుడ్‌కి కాస్త దూరంగా ఉంటూ వస్తోంది. తెలుగు కదా సినిమాలో రాశి ఖన్నా నటిస్తున్న విషయం తెల్సిందే. తెలుగుతో పాటు హిందీ, తమిళ్ సినిమాల్లోనూ ఈమె నటిస్తున్న విషయం తెల్సిందే.

# ఫ్యాన్స్ కి పూనకాలు తెప్పిస్తున్న 'వార్ 2' టీజర్!

బాలీవుడ్ యాక్షన్ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'వార్ 2' సినిమా టీజర్ విడుదలైంది. భారీ అంచనాల నడుమ విడుదలైన ఈ టీజర్, సినిమాపై అంచనాలను మరింత పెంచేసింది. ముఖ్యంగా, భారతీయ సినిమా రంగంలో ఇద్దరు అగ్రశ్రేణి నటులు హృతిక్ రోషన్, జూనియర్ ఎన్టీఆర్ తొలిసారిగా కలిసి నటిస్తుండటం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ సినిమాలోని యాక్షన్ హంగామాను, కథలోని తీవ్రతను ప్రేక్షకులకు రుచి చూపించారు.టీజర్ ప్రారంభంలోనే హృతిక్ రోషన్ తనదైన స్టైల్‌లో, నిఘా ఏజెంట్ పాత్రలో మరోసారి కనిపించి అదరగొట్టారు. ఆయనకు ధీటైన ప్రత్యర్థిగా, వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్‌లోకి జూనియర్ ఎన్టీఆర్ తనదైన పవర్‌ఫుల్ ఎంట్రీ ఇచ్చారు. ప్రత్యేక లక్ష్యంతో రంగంలోకి దిగిన ఎన్టీఆర్ పాత్ర, కథనంలో మరింత ఉత్కంఠను రేకెత్తిస్తోంది. కార్ ఛేజింగ్‌లు, ముఖాముఖి పోరాటాలు, భారీ యాక్షన్ సన్నివేశాలతో టీజర్ ఆకట్టుకుంది. ఈ సినిమా ఏ స్థాయిలో ఉండబోతుందో ఈ దృశ్యాలు స్పష్టం చేస్తున్నాయి.టీజర్‌లో కథకు సంబంధించిన పూర్తి వివరాలను గోప్యంగా ఉంచినప్పటికీ, ఇద్దరు కథానాయకుల మధ్య తీవ్రమైన పోటీ ఉంటుందని స్పష్టమవుతోంది. ఇద్దరికీ పరస్పర విరుద్ధమైన లక్ష్యాలు ఉన్నట్లు తెలుస్తోంది. దేశభక్తి, నమ్మకద్రోహం, నైతిక విలువల మధ్య సాగే సంఘర్షణను కథలో చూపించనున్నట్లు టీజర్‌లోని కొన్ని షాట్స్ ద్వారా అర్థమవుతోంది. హృతిక్ రోషన్ దూకుడు, జూనియర్ ఎన్టీఆర్ పోరాట పటిమ వెండితెరపై అద్భుతాలు సృష్టించడం ఖాయమనిపిస్తోంది.అద్భుతమైన లొకేషన్లు, ఆకట్టుకునే సినిమాటోగ్రఫీ, ఉత్కంఠను పెంచే నేపథ్య సంగీతం టీజర్‌కు ప్రధాన బలాలుగా నిలిచాయి. కథనంతో పాటు విజువల్ గ్రాండియర్‌కు పేరుపొందిన దర్శకుడు అయాన్ ముఖర్జీ, ఈ స్పై యాక్షన్ జోనర్‌కు తనదైన కొత్తదనాన్ని జోడించినట్లు అర్థమవుతోంది. ఈ టీజర్ కేవలం యాక్షన్ మాత్రమే కాకుండా, బలమైన భావోద్వేగాలు, పాత్రల మధ్య సంఘర్షణతో కూడిన కథను అందిస్తుందని, పాన్ ఇండియా స్థాయిలో రూపుదిద్దుకుంటోందని అనిపిస్తోంది.టీజర్ విడుదలైన కొద్ది గంటల్లోనే సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి వచ్చింది. ఉత్తర, దక్షిణ భారత అభిమానులు ఈ క్రేజీ కాంబినేషన్‌పై, ఇద్దరు హీరోల మధ్య ఫేస్-ఆఫ్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. చ%ఔతీ2 ఎుంవతీ% హ్యాష్‌ట్యాగ్ విపరీతంగా ట్రెండ్ అవుతోంది. సినిమా నిర్మాణ విలువలు, బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టించే అవకాశం ఉందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు.






# మెగా హీరో మెగా ఫిట్నెస్.. స్టన్నింగ్!

మెగా హీరో సాయి ధరమ్ తేజ్ చాలా గ్యాప్ తరువాత సర్ ప్రైజ్ ఇచ్చాడు. కొత్త సినిమా 'సంబరాల ఏటి గట్టు' కోసం చేసిన ఫిట్‌నెస్ ట్రాన్స్‌ఫర్మేషన్‌తో అందరినీ ఆశ్చర్యపరుస్తున్నాడు. 'విరూపాక్ష', 'బ్రో' సినిమాలతో బాక్సాఫీస్ వద్ద రెండు భారీ విజయాలు సాధించిన సాయి, ఇప్పుడు తన 18వ సినిమాతో మరోసారి సంచలనం సృష్టించేందుకు సిద్ధమవుతున్నాడు. ఈ సినిమా కోసం సెట్ చేసుకున్న ఫిట్నెస్ అభిమానులను ఆకర్షిస్తోంది.

'సంబరాల ఏటి గట్టు' సినిమా రాయలసీమ నేపథ్యంలో రూపొందుతున్న హై-ఆక్టేన్ పీరియడ్ యాక్షన్ డ్రామా. డెబ్యూ డైరెక్టర్ రోహిత్ కేపీ రూపొందిస్తున్న ఈ సినిమా కోసం సాయి ధరమ్ తేజ్ తన ఫిజిక్‌ను పూర్తిగా మార్చుకున్నాడు. గత డిసెంబర్‌లో రిలీజైన ార్నేజ్' వీడియోలో సాయి పవర్ఫుల్ లుక్‌లో, చుట్టూ పడిపోయిన శవాల నడుమ ఒక వారియర్‌లా కనిపించాడు. ఈ వీడియోలో ఆయన ఫిజిక్, రగ్డ్ లుక్ అభిమానులను ఫిదా చేసింది.సాయి ధరమ్ తేజ్ ఈ సినిమా కోసం రోజూ గంటల తరబడి వర్కవుట్ చేసి, స్ట్రిక్ట్ డైట్‌ను ఫాలో అయ్యాడని సమాచారం. రాయలసీమ స్లాంగ్‌తో డైలాగ్ డెలివరీ, యాక్షన్ సీక్వెన్స్‌లలో పవర్‌ఫుల్ ప్రెజెన్స్ సినిమాకు మరింత బలాన్ని చేకూరుస్తోంది. 'సంబరాల ఏటి గట్టు' సినిమా కోసం నిర్మాతలు కె. నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి రూ. 125 కోట్ల భారీ బడ్జెట్‌తో ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారని టాక్. ఈ సినిమా సెప్టెంబర్ 25న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది.ఈ సినిమాలో సాయి సరసన ఐశ్వర్య లక్ష్మి హీరోయిన్‌గా నటిస్తుండగా, జగపతి బాబు, సాయి కుమార్, శ్రీకాంత్, అనన్య నాగళ్ల వంటి నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమా కోసం అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నాడు, వెట్రివేల్ పళనిస్వామి సినిమాటోగ్రఫీ అందిస్తున్నాడు. సినిమా టీజర్‌లోనే భారీ విజువల్స్, ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్‌లు అభిమానులను ఆకర్షించాయి.సాయి ధరమ్ తేజ్ ఈ సినిమా కోసం చేసిన ఫిట్‌నెస్ ట్రాన్స్‌ఫర్మేషన్‌పై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. సాయి ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాడు, ఈ లుక్‌తో బాక్సాఫీస్ షేక్ చేయడం ఖాయం అని అభిమానులు కామెంట్స్ చేస్తున్నారు. యాక్సిడెంట్ తర్వాత కొంత విరామం తీసుకున్న సాయి, ఈ సినిమాతో బలంగా తిరిగి రావడానికి సిద్ధమయ్యాడు. మొత్తంగా, 'సంబరాల ఏటి గట్టు' సినిమాతో సాయి ధరమ్ తేజ్ మరోసారి తన సత్తా చాటేందుకు రెడీ అవుతున్నాడు.